RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 04 సంచిక: 05 పేజీలు: 12 శుక్రవారం13 జూన్2025

# కూలిన ఎయిరిండియా ఫ్లైట్...

## విమానంలో మాజీ సీఎం...



ప్రజా గొంతుక డెస్క్ అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కుప్పకూలింది. దీంతో ఒక్కసారి భారీ శబ్దం, మంటల నుంచి దట్టమైన పొగ వ్యాపించింది.దీంతో ప్రమాదం జరిగిన స్థలంలో భయానక పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బందితో పాటు ఎమర్జెన్సీ బృందాలు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను, పొగను అదుపులోకి తెచ్చేందుకు యత్నిస్తున్నారు. మరోవైపు ఘటన స్థలానికి అంబులెన్స్‌లు కూడా చేరుకున్నాయి.ఈ విమానంలో మొత్తం 242 మంది ఉండగా... వారిలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. అయితే విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇక, అహ్మదాబాద్-లండన్ గాట్విక్‌ను వెళ్తున్న విమానం ఏఐ171 ప్రమాదానికి గురైందని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ఈ సమయంలో తాము వివరాలను నిర్ధారిస్తున్నామని... త్వరలో మరింత సమాచారం తెలియజేస్తామని చెప్పారు.

# మృతులకు కోటి పరిహారం

ప్రజా గొంతుక డెస్క్ ప్రమాదంపై ఎయిర్ ఇండియా ఎండీ, సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.కోటి పరిహారం ప్రకటించింది.అయితే విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. కాగా ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దాదాపు అందరూ మరణించినట్లు తెలుస్తోంది.ఈ క్షణంలో బాధ వర్ణనాతీతమని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.



TATA

# జగన్ నమ్మకం, చంద్రబాబు మోసం



ప్రజా గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనంతా విధ్వంసమేనని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల పుస్తకాన్ని ఆవిష్కరించారు.జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం' అనే పేరుతో పుస్తకం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీతో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. పుస్తక ఆవిష్కరణసందర్భంగా సజ్జల మాట్లాడుతూ..వాస్తవాలు, ఆధారాలన్నీ పుస్తకంలో ఉన్నాయని, కూటమి ప్రభుత్వం ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు.అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తల్లికి వందనం

## నిధులు విడుదల

- 67,27,164 మంది విద్యార్థులకు లబ్ధి
- 42,69,459 మంది తల్లుల ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమ
- ఉత్తర్వుల కాపీని మంత్రి నారా లోకేష్ కు అందించిన చంద్రబాబు



ప్రజా గొంతుక డెస్క్ అభివృద్ధి, సంక్షేమం ఎన్డీయేకు రెండు కళ్ళన్నారు ఏపీ సీఎం చంద్రబాబు సంపద సృష్టిస్తాం.. సంక్షేమం ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన సందర్భంగా తల్లికి వందనం పథకాన్ని నేడు లాంచనంగా చంద్రబాబు ప్రారంభించారు. దీనిలో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు తల్లికి వందనంజీవోలనుచంద్రబాబుఅందజేశారు.అనంతరం లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సూపర్ సిక్స్‌లో అతి కీలకం తల్లికి వందనం అని అన్నారు. ఒకరికి ఇచ్చి.. మిగిలిన వాళ్లకి ఇవ్వకపోవడం కరెక్ట్ కాదని భావించామని.. అందుకే ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గత ప్రభుత్వం సుమారు 42 లక్షల మందికి అమ్మ ఒడి ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం సుమారు 67 లక్ష మందికి తల్లికి వందనం ఇస్తున్నామని తెలియజేశారు. తల్లి తండ్రులు లేని పిల్లలకు గార్డియన్ ఖాతా లో వేస్తున్నామన్నారు.



# భారత పౌరుడు గర్వించేలా

## బీజేపీ ప్రభుత్వం

ప్రజా గొంతుక డెస్క్ భారత పౌరుడు గర్వించేలా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పనితీరు ఉందని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.2014 సంవత్సరానికి ముందు దేశ ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉండేదన్నారు. దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని దేశ ప్రజలు బీజేపీ కి పట్టం కట్టారని, ప్రజల నమ్మకాన్ని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.భారత పౌరుడు గర్వించేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిందన్నారు.





# మంత్రులకు జిల్లా

## ఇన్‌చార్జ్ బాధ్యతలు..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల కేబినెట్ విస్తరించిన సీఎం రేవంత్ రెడ్డి.. తాజాగా మంత్రులకు జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు కేటాయించారు. బాధ్యతలు స్వీకరించిన మంత్రి గడ్డం వివేక్‌ను మెదక్ జిల్లా ఇంచార్జ్‌గా నియమించారు.దామోదర రాజనర్సింహా మహబూబ్ నగర్, శ్రీధర్ బాబు రంగారెడ్డి, పొన్నం ప్రభాకర్ హైదరాబాద్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్, సీతక్క నిజామాబాద్, జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్, తుమ్మల నాగేశ్వర్ రావు కరీంనగర్, వాకిటి శ్రీహరి ఖమ్మం, అడ్లూరి లక్ష్మణ్‌కు నల్గొండ జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. గతంలో సీతక్క ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్‌గా ఉండగా.. ఆమెను ఇప్పుడు నిజామాబాద్‌కు మార్చారు.నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావును ఆదిలాబాద్ ఇంచార్జ్ అపాయింట్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025

## దుస్తులు మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎంపీ పీఎస్ మడుపల్లి హెచ్ డబ్ల్యు నందు పాఠశాల ప్రారంభం రోజునే మామిడి తోరణాలతో అలంకరించి పాఠశాలను పరిశుభ్రం చేయించి ఆహ్లాదకరమైన వాతావరణంలో 98% విద్యార్థిని విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు గ్రామ పెద్దలచే ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ఏకరూప దుస్తులు పాఠశాల ప్రారంభం రోజునే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కనకపుడి నరేంద్ర కుమారి మాట్లాడుతూ దుస్తులు మరియు పాఠ్యపుస్తకాలు తొలిరోజు పంపిణీ చేయడం చాలా మంచి పరిణామం అని తెలిపారు. ఏసుపోగు అలిబెన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలును చూసి సంతోషం వ్యక్తపరిచారు. మోదుగు రాజా మాట్లాడుతూ ఇక్కడ విద్యార్థి విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నారని వారిని మంచిగా తీర్చిదిద్దాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు సీనియర్ ఉపాధ్యాయులు కెవికె రెడ్డి గ్రామ నాయకులు నంద్రు రత్నబాబు అంగన్వాడి ఆయా ఆధూరి విజయ ఎం డి ఎం సిబ్బంది నాగశేషు ధనమ్మ తదితరులు పాల్గొన్నారు. ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మరియు టిసి ఇవ్వడం జరిగింది. వారిని మడిపల్లి నందుగల ప్రభుత్వ ఉన్నతపాఠశాల నందు చేరవలసిందిగా ప్రధానోపాధ్యాయులు సూచించారు.



## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం..

శ్రీమతి ఎన్ ప్రశాంతి.,. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్ మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్ ప్రశాంతి మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అని, వారిని విద్యా రంగంలో అభివృద్ధి చేయడం ద్వారా సమాజంలో గౌరవం తీసుకురావాలని, బాలల హక్కుల గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నమధిర కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప్తి వేముల మాట్లాడుతూ బాల కార్మికకులను పనిలో పెట్టుకోకుండా మనందరం ముందుగా భాధ్యత తీసుకోవాలని సూచించారు. మధిర ప్రాంతంలో ఏ షాపు లో అయినా ఇంట్లో అయినా ఎట్టి పరిస్థితుల్లో పనిలో పాల్గొనకుండా చూడాలని కోరారు. ఈ విషయం లో తల్లిదండ్రులు మరింత భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు వాసంశెట్టి కోటేశ్వరరావు నంబూరి జనార్దనరావు, దిరిశల జగన్ మోహనరావు జే రమేష్ ఎన్ రవి టి వెంకటరావు కోర్ట్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నదులు లా మారిన రహదారులు

### ఖమ్మం టూ చింతకాని మెయిన్ రోడ్డు పరిస్థితి

కొండా గోపి చింతకాని మండల బిజెపి అధ్యక్షులు.....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గం చింతకాని మండల కొదుమూరు గ్రామ సమీపంలో మెయిన్ రోడ్డు మీద గుంతలు గుంతలగా మారి ఒక చెరువు లాగా మోకాళ్ళ లోతు నీళ్లు నిలువ ఉండి వర్షాకాలం స్కూల్ పిల్లలకు మరియు మోటార్ సైకిల్లు మీద వెళ్లే ప్రయాణికులకు చాలా ప్రమాదకరంగా మారింది. అదే విధంగా రోడ్డు పక్కనే ఉన్నటువంటి కరెంటు స్తంభాలు కరెంటు తీగల వల్ల కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకువెళ్లి ఈ యొక్క సమస్యకు పరిష్కారం చేస్తారని చింతకాని మండల భారతీయ జనతా మండల శాఖ తరపున మేము కోరుచున్నాము.

## అమ్మ మాట అంగన్వాడి బాట

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, జూన్ 12:

%పెబ్బేరు ప్రాజెక్టు చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించి అనంతరం మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల సమగ్రాభివృద్ధికి పునాది వేస్తుంది ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ సుధ , గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.





## నూతన విద్య సంవత్సరానికి స్వాగతం పలికిన ఏఏపి చైర్మన్ మరియు ఉపాధ్యాయులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మధిర మండలం వంగవీడు ఎం పి యు పి ఎస్ పాఠశాల ప్రారంభం రోజు కావున పాఠశాల ద్వార%శీ% వద్ద రంగవల్లికలతో మామిడి తోరణాలతో మరియు కొబ్బరి మట్టలతో అలంకరించడం జరిగింది..అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ను పిల్లల తల్లిదండ్రులను అంగనవాడి కార్యకర్తలను గ్రామ పెద్దలను ఆహ్వానించి వారిచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గత సంవత్సరం 6 7 తరగతుల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు ప్రభుత్వం వారు అందజేసిన ఉచిత పాఠ్య పుస్తకాలు ,నోటు పుస్తకాలు మరియు యూనిఫామ్స్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దర్శి శాంతికుమారి ప్రధానోపాధ్యాయులు మద్రి కృష్ణయ్య ఉపాధ్యాయులు జగన్నాథరావు రుద్ర పోగు శ్రీను స్నేహిత విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలనపై అచ్చంపేటలో బీజేపీ కార్యశాల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదకొండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అచ్చంపేట పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గురువారం కార్యశాల మరియు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోదీ ప్రభుత్వం గత పదకొండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన సమగ్రంగా వివరించారు. ఆర్థిక రంగం, సంక్షేమ పథకాలపై విశేషంగా దృష్టిమోదీ పాలనలో భారతదేశం ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని సుధాకర్ రెడ్డి తెలిపారు. జీఎస్టీ వంటి సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేశాయని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన వంటి పథకాలు కోట్లాది మంది అట్టడుగు వర్గాల ప్రజలకు మేలు చేశాయని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషిరోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధిలో భారీ పెట్టుబడులు పెట్టినట్టు తెలిపారు. "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యంతో రక్షణ రంగాన్ని స్వావలంబన దిశగా తీసుకెళ్లారని పేర్కొన్నారు. ప్రజల్లోకి వెళ్లండి %-% కట్ట సుధాకర్ రెడ్డి పిలుపుప్రజలలోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించాలని కార్యకర్తలను ఆయన ఆహ్వానించారు. ప్రతి ఇంటికి వెళ్లి మోదీ పాలన సానుకూల ప్రభావాన్ని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణయ్య, మండికారి బాలాజీ, వెంకట్ శెట్టి అడ్వకేట్, బీజేవైఎం రాష్ట్ర నేతలు చందులాల్ చౌహాన్, శివచంద్ర అమర్, మధు భూపాని, అభి యాదవ్, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ఏడాది పూర్తి

ప్రజా గొంతుక న్యూస్ పోలవరం

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా పోలవరం మండలం పోలవరం లో అభిమానులు కార్యకర్తలు మధ్య కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిన నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గారు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం గా పెంచిన పెన్షన్ తో పాటు నేరుగా ఇంటి వద్దనే ఒకటో తారీకు లోపల ఇస్తున్నారని, దీపం పథకం కింద మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని, ఈరోజు ఆడబిడ్డలకు తల్లికి వందనం కూడా శ్రీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు వారి బ్యాంకు ఖాతాలో చమచేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, మంగిన వెంకటరమణ, కుంచే దొరబాబు,ఆకుల రాజా,గునపర్తి చిన్ని, పిల్లి నాగరాజు గార్లు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ సూరారం కట్ట మైసమ్మ దగ్గరలోని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అంతకు ముందు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజును శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మన్నె రాజుతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకట స్వామి, యూసుఫ్, ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, చారి, మహిళా నాయకురాలు దేవి తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చార్మినార్ వద్ద బాల కార్మిక నిర్మూలనకు చైతన్య ర్యాలీ

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆశ్రీత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
హైదరాబాద్, జూన్ 12 (ప్రజా గొంతుక):



ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని చార్మినార్ వద్ద ఆశ్రీత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులతో పాటు ప్రభుత్వ అధికారులు, కార్పొరేటర్లు, విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ బాల కార్మిక వ్యతిరేకతను చాటి చెప్పగా, అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచే ప్రయత్నం జరిగింది. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతదయాకర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి పిల్లవాడు చదువుతో ఎదగాలి. వారిని చిన్న వయసులోనే పనులకు నెట్టడం అనైతికమే కాదు, చట్ట విరుద్ధమూ. సమాజం సమిష్టిగా స్పందిస్తేనే బాల కార్మిక నిర్మూలన సాధ్యం" అని పేర్కొన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ, "కఠిన చట్టాలు ఉన్నప్పటికీ, ప్రజల్లో చైతన్యం లేకపోతే ఫలితం ఉండదు. చట్టపరమైన చర్యలతో పాటు సామాజిక అవగాహన కూడా అవసరం" అన్నారు. మహిళా భద్రతా విభాగం కమిషనర్ లావణ్య నాయక్ మాట్లాడుతూ, "బాలల భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములుగా ఉండాలి" అని సూచించారు. ఆశ్రీత సంస్థ ప్రతినిధి పర్వతాలు మాట్లాడుతూ, "సామాజిక స్పృహతోనే మార్పు సాధ్యం. గ్రామీణ స్థాయిలోనూ పట్టణాల్లోనూ చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉంది" అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు కంచెర్ల వందన, మర్రిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, వచన్‌కుమార్, చార్మినార్ డివిజన్ కార్పొరేటర్‌తో పాటు జిల్లా బాల సంరక్షణ అధికారులు పాల్గొన్నారు. షాహిన్, ఆర్ఎఫ్ఐ, బ్లూ ఫౌండేషన్, మంచికలలు, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ తదితర స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించాయి. "పిల్లల కోసం బాల కార్మిక వ్యతిరేక పోరాటం" అనే నినాదంతో ఈ చైతన్య కార్యక్రమం ముగిసింది.

# చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయం...

-గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతిమ్మ,-ముగిసిన వేసవి ఉచిత శిక్షణా శిబిరం,
-ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక ):



ముఖ్య అతిథులు గా హాజరైన ఎమ్మెల్యే సతీమణి నేడు గద్వాల పట్టణంలోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేసవి ఉచిత శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమునకు ముఖ్య అతిథిగా గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి మ్మ హాజర య్యారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతిమ్మ మాట్లాడుతూవివిధ అంశాల పట్ల అంతర్గత నైపుణ్యం ప్రతి ఒక్కరిలో ఉంటుందని, దాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలు దోహద పడుతాయని అన్నారు. ప్రతి ఒక్క చిన్నారి చదువుతో పాటు సృజనా త్మాకతను పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించిన వారిని ప్రిన్స్ సంస్థను, సహకరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ను బండ్ల జ్యోతి మ్మ అభినందించారు. అనంతరం చిత్రలేఖ మరియు చిత్రకళ పోటీలలోప్రతిభ కనపరిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి జ్యోతి మ్మ శిక్షణ శిబిరానికి వచ్చిన వంద మంది చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అంతకుముందు బండ్ల జ్యోతి మ్మ పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో ప్రత్యేక సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ రామేశ్వరమ్మ కురుమన్న, ఆలయం కమిటీ డైరెక్టర్ రాధామ్మ రెడ్డి, న్యాయవాది వరలక్ష్మి దేవి, ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరిబాబు, సరస్వతి విద్యా మందిరం కరస్పాండెంట్ బీచుపల్లి, సీనియర్ కళాకారుడు శ్రీనివాసులు, రాధిక, శోభిత, సభ్యులు శివకుమార్, ఆనంద్, నాయకులు జమ్మన్న, శివ, రమేష్, బద్రి, లక్ష్మన్న, చిన్న, మహేందర్, అరవింద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మారాథాన్‌లో మెరిసిన రాయుడు

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరం %-% శ్రవణ్ రెడ్డి
కేశంపేట, జూన్ 11 (ప్రజా గొంతుక):



తెలంగాణ మారాథాన్ 5కే రన్ పోటీలో సిల్వర్ మెడల్ సాధించిన మేకగూడ గ్రామానికి చెందిన యువ అథ్లెట్ పసుపుల రాయుడును కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె రాయుడుకు మెడల్, సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది ప్రతిభావంతులు ఉన్నారు. వారికి సరైన దారితీసే మార్గదర్శకులు, అవసరమైన ప్రోత్సాహం అందితే వారు అంతర్జాతీయ స్థాయిలోనూ మెరవగలరు" అన్నారు. రాయుడు లాంటి యువతను ఆదర్శంగా తీసుకుని మరెందరో యువకులు క్రీడారంగంలో ముందుకు రావాలని ఆకాంక్షించారు. "ప్రతి క్రీడాకారుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంది. రాయుడు లాంటి వారు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు," అని శ్రవణ్ రెడ్డి తెలిపారు. గ్రామస్థులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ అభినందన కార్యక్రమంలో రాయుడు ఫోటోలతో స్థానిక యువతలో ఉత్తేజం పెరిగింది. రాబోయే రోజుల్లో రాయుడు మరిన్ని పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.

# బడిబాట కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీ గొమారం నందు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొనడం జరిగింది. గ్రామంలో ఉండే విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని మరియు విద్యార్థులకు మంచిక్రమశిక్షణ ఏర్పడుతుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకి పౌష్టిక ఆహారంతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫార్మ్ కూడా ప్రభుత్వం అందజేస్తున్న సందర్భంలో ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకొని ప్రైవేటు పాఠశాల మోజులో పడి అధిక ఫీజులు కట్టి ఆర్థికంగా నష్టపోవద్దని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీణ కుమారి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండలంలో అన్ని పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. అని తెలిపిన మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ అన్నారు.

# ఘనంగా నాగులమ్మ గుడి ప్రారంభోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలోని పెద్ద చెరువు కట్ట పైన వెలిసిన నాగులమ్మ గుడి నిర్మాణంకు కమటాల భాస్కర్ సేటు తన సొంత డబ్బులతో సుమారు రెండు లక్షల వరకు ఖర్చుపెట్టి గుడి కట్టించడం జరిగింది. గురువారం రోజున అమ్మవారి యొక్క ప్రతిష్టాపన కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. కావున పిల్లుట్ల గ్రామం తరపున వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూనా గ్రామ ప్రజలు,మాజీ సర్పంచ్ పెద్దపులి రవి,గుడి నిర్మాణదాత అయినటువంటి కమటాల భాస్కర్ సేటు ను శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ ను గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ పిలుపు
ప్రజా గొంతుక న్యూస్, జూన్ 12 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) బాల కార్మికులు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ 12వ వార్డులోని సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, అంతర్జాతీయ బాల కార్మిక సంస్థ( ఐ ఎల్ వో) 2002 నుండి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలో బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం జూన్ 12న అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రపంచం శాస్త్ర సాంకేతికంగా ఎంతో ప్రగతి సాధించినప్పటికీ, నేటికీ అనేక దేశాల్లో బాల కార్మిక వ్యవస్థ కొనసాగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం సుసంపన్నమైన సహజ వనరులతో నిండి ఉన్నప్పటికీ, అవి అందని ద్రాక్ష పండ్లలాగే మిగిలిపోయాయని ఆయన అన్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడపాల్సిన పిల్లల చేత పనులు చేయించడం అనాగరిక చర్య అని ఆయన అభివర్ణించారు. అనేక మంది చిన్నారుల జీవితాలు ఇటుక బట్టీల్లో, ప్రమాదకరమైన టపాసుల తయారీలో మగ్గిపోవడం బాధాకరమని బాసిత్ అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పేద పిల్లల తల్లిదండ్రుల జీవన విధానంలో మార్పులు రావాలని, వారిని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయాలని ఆయన నొక్కి చెప్పారు. కేవలం నినాదాలు చేయడం, సంవత్సరానికి ఒకసారి బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుని ఉపన్యాసాలు ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో మనమంతా కలిసికట్టుగా కృషి చేద్దాం అంటూ అబ్దుల్ బాసిత్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, సల్మా, నసరత్, విజయ లక్ష్మి, సరస్వతీ, లతీఫా, అనితా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 12:

మెదక్ జిల్లా.శివంపేట మండలం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. జూన్ 31 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, మండల, గ్రామ స్థాయిలో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంజూరు విజయకుమార్ మాదిగ మెదక్ జిల్లా ఇన్చార్జి,ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ,ఉషన్న గళ్ళ మురళి మాదిగ,నరాల లక్ష్మణ్ మాదిగ,ఈ నిర్ణయం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెద్ద కొల్ల లింగం మాదిగ,మండల అధికార ప్రతినిధి ప్రవీణ్ మాదిగ దొంతి,మండల ఉపాధ్యక్షులు కుమార్ మాదిగ ఏదుల్లాపూర్,గోమారం గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు మాదిగ మరియు రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025

# అనతికాలంలోనేప్రజలమన్ననలుపొందుతున్నబిఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బీఎస్పీకి అధికారం రావడం ద్వారానే అణిచివేయబడ్డ జాతులు అభివృద్ధి అవుతాయి.గోగికార్ రామ్ లక్ష్మణ్ బీఎస్పీలో చేరడం బహుజన ఉద్యమ బలోపేతానికి నిదర్శనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన గోగికార్ రామ్ లక్ష్మణ్ బీఎస్పీ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.ముందుగా పార్టీ మండల అధ్యక్షులు బహుజన్ సమాజ్ పార్టీ కండువా కప్పి సాదరంగా రామ్ లక్ష్మణ్ ని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రక్షింపబడితేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత మైనారిటీ ప్రజలకు రక్షణ ఉంటుందని అన్నారు. బీఎస్పీ పార్టీ మాత్రమే భారత రాజ్యాంగ రక్షణకు నిజాయితీగా కృషి చేస్తుందని తెలిపారు.బిఎస్పి అధికారంలోకి రావడం ద్వారానే అణిచివేయబడిన అణగారిన జాతుల ప్రజల అభివృద్ధి జరుగుతుందని అన్నారు.గోగికార్ లక్ష్మణ్ బహుజన్ సమాజ్ పార్టీలోకి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన చేరిక బహుజన ఉద్యమ బలోపేతానికి ఉపయోగపడుతుందని తెలిపారు.ఆదిపత్య అగ్రవర్ణ రాజకీయ కుట్రల నుండి బహుజన జాతులను బయటపడేయాలని అన్నారు. ఎవరు ఎంతో వారికి అంత వాటా అనే నినాదంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.బహుజన సమాజ్ పార్టీ మరియు నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరిన రామ్ లక్ష్మణ్ కి ఆయన కుటుంబానికి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని అన్నారు.బీఎస్పీ పార్టీని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్, మండల కార్యదర్శి కొండా కౌశిక్, మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్,ఉప్పరిగుడెం సెక్టార్ కార్యదర్శి మోడెం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో విద్య.

పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించిన సిడిపిఓ హేమాభార్గవి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,అంగన్వాడి కేంద్రంలో పిల్లల్లో సృజనాత్మకను వెలికి తీసి ఆటపాటల ద్వారా విధ్య నేర్పించడం జరుగుతుందని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సి డి పి ఓ హేమా భార్గవి మేడం తెలిపారు. గురువారం రోజున శివంపేట మండలం దొంతి, దంతాన్ పల్లి, కొంతన్ పల్లి గ్రామాలలో అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మేడం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ ద్వారా పిల్లలకు ఆటపాటలతో తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. పిల్లలను సృజనాత్మకతను వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధి కృషి చేస్తూ పిల్లలకు ఉచిత పుస్తకాలు, ఆట వస్తువులు, యూనిఫామ్స్ పంపిణీ చేస్తుందని అన్నారు పిల్లలు, తల్లులు, గర్భిణీలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ప్రతి మండలానికి ఒక కోళ్ల పెంపకం యూనిట్

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

గ్రామీణ ఉపాధి, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున కోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేయబడ్డాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) ద్వారా మంజూరైన కోళ్ల పెంపక యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు పర్వతాలు అనే రైతు నిర్మాణంలో ఉన్న పౌల్ట్రీ షెడ్డును పరిశీలించిన కలెక్టర్, ఒక్కో షెడ్డులో వెయ్యి కోడి పిల్లల పెంపకం జరుగేలా నిర్మాణం జరగాలని సూచించారు. షెడ్ నిర్మాణ పనులను ఒక నెలలో పూర్తి చేసి వెంటనే కోళ్ల పెంపకాన్ని ప్రారంభించాలని సూచించారు. ప్రతి యూనిట్‌కు రూ.2,90,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ నిధులు పౌల్ట్రీ షెడ్ నిర్మాణం, కోళ్ల కొనుగోలు కోసం ఉపయోగించబడతాయని తెలిపారు. ఈ పథకం గ్రామీణ ప్రాంత యువత, రైతుల ఆర్థిక స్థితిలో మార్పును తీసుకురావడమే కాకుండా, ఆహార భద్రత మరియు పోషకాహారం అందుబాటులోకి రావడంలో కూడా సహాయపడుతుందన్నారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా స్వావలంబులు కావాలని, స్వంతంగా పౌల్ట్రీ ఫారంలను స్థాపించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ చిన్న ఓబులేసు, ఏపీడీ శ్రీనివాస్, రూరల్ డెవలప్మెంట్ జూనియర్ ఇంజినీర్ కృష్ణ నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మధుకృష్ణ జన్మదిన వేడుకలు

యూనియన్లకు అతీతంగా హాజరైన నాయకులు, ప్రజా గొంతుక న్యూస్ జూన్ 12/ భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని వికే వర్క్‌షాప్‌లో గుర్తింపు పొందిన కార్మిక సంఘం పిట్ కార్యదర్శి మధుకృష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు అన్ని కార్మిక యూనియన్లకు చెందిన నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై తమ ఐక్యతను చాటుకున్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు గుమ్మడి వీరయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, సత్తార్ పాషా ప్రత్యేకంగా మధుకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మధుకృష్ణను శాలువాతో సత్కరించి, ఆయనతో కేక్ కట్ చేయించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఏఐటీయూసీ కార్మిక సంఘంలో పిట్ కార్యదర్శిగా మధుకృష్ణ కార్మికులకు అందిస్తున్న నిస్వార్థ సేవలను వారు కొనియాడారు. వర్క్ షాప్ లో ఎప్పటికప్పుడు కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోతూ సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారూ.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా, బీఎంఎస్ నాయకులు రామ్‌చందర్, ఏఐటీయూసీ నాయకులు కరుణాకర్, రాజకుమారస్వామి, కిరణ్‌కుమార్, దుర్గ, హరీష్, కళ్యాణ్, రామ్‌చందర్, గోపాల్, అంకుశ్, ఐమన్స్, యాకుబుద్దీన్, గిరిబాబు, జీవీఎల్ శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ఎనగందుల వెంకటేశ్వర్లు, సలిగంటి తిరుపతి, సలిగంటి శ్రీనివాస్, శ్రీహరి, బాలరాజు, ఎల్లయ్య, అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు తదితరులు పాల్గొన్నారు. మధుకృష్ణకు దీర్ఘాయుష్షు, మరిన్ని విజయాలు కలగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# శ్రీ గురు పీఠంలో అన్న వితరణ కార్యక్రమం.

నిర్వహించిన కొడకాంచి శ్రీనివాస్ గౌడ్- కృష్ణవేణి దంపతులు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 12 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయిబాబా ఆలయాలలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్- కృష్ణవేణి దంపతులకు మరియు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులను శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ స్వరాజ్ లక్ష్మి దంపతులు రాజ్యం బిక్షపతి యాదవ్ శాలువాతో సన్మానించడం జరిగింది.



# ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాం ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





2025-26 విద్యా సంవత్సరం పునః ప్రారంభం సందర్భంగా రామాజీపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పుస్తకాలు, మరియు నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల రామాజీపేట చైర్ పర్సన్ ఇద్దం లక్ష్మి మాజీ ప్రజా ప్రతినిధులు బెజ్జంకి మోహన్ , హరీష్ రావు , సుధీర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ మరియు ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, విజయ్ కుమార్, కిరణ్,రమ జ్యోతి , యశోద, వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వంచ సత్య నారాయణ రెడ్డి, ఎల్కంటి వినోద్, దప్పు నర్సింలు, ఉప్పనుతుల దత్తు, ఉప్పనుతుల శివ కుమార్,తిరుపతి రెడ్డి, గడ్డం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న హుండీ లెక్కింపు సన్నిధిలో రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



భూపతిపూర్ గ్రామానికి చెందిన 13 మంది మహిళలు రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ రాజరాజేశ్వరి స్వామి సన్నిధిలో గొనె రాములు ఆధ్వర్యంలో 13 మంది హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.. వారు మాట్లాడుతు రాజన్న హుండీ లెక్కింపు మహా భాగ్యం అని హుండీ లెక్కింపు తదనంతరం స్వామి వారి గర్భగుడి లో శివ లింగన్ని అలింగనం చేసుకోవడం ఎంతో పుణ్యం అని వచ్చిన భక్తులు కొనియాడారు.

# భూభారతి రెవెన్యూ సదస్సు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 12:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,ప్రజాపాలన ప్రజాబాట భూభారతి రెవెన్యూ సదస్సు పిల్లుట్ల గ్రామంలో నిర్వహించడానికి విచ్చేసినటువంటి రెవెన్యూ అధికారులకు పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాఘవరెడ్డి మరియు యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ శాలువాతో సల్మానించడం జరిగింది.అదే విధంగా గ్రామంలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి మధు , పెద్దపులి సతీష్ , బాసంపల్లి నర్సింలు , కొత్తపల్లి నాగేష్ , జింక మల్లేష్, పెద్దపులి శంకర్ , గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు రైతురు పాల్గొనడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలిసిపిఎం

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలో బండ శ్రీశైలం మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమిల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నకిలీ విత్తనాలు అరికట్టడంతోపాటు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, సీజన్ ప్రారంభ దశలోనే ఉన్నందున రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో నకిలీ వ్యాపారస్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గతంలో రైతు భరోసా పెండింగ్లో ఉన్నటువంటి వారికి, 2025 కరిపి సీజన్ రైతు భరోసా రైతు ఖాతాలోని జమ చేయాలని ఆయన అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతాంగానికి రుణమాఫీ చేసి తిరిగి పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు. కొత్తగా పాస్ బుక్కు గలిగిన రైతాంగానికి నాబార్డ్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా రుణ పరిమితిని పెంచి రైతులకు పంట రుణాలు అందించాలని ఆయన అన్నారు. బీటి-3 ప్రత్తి విత్తనాలు నాటిన వారికి , ఆ పొలంలో పనిచేసే వారందరికీ క్యాన్సర్, చర్మ సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఈ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.బీటి-3 విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది అంటే మనం అర్థం చేసుకోవాలన్నారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు సరిగ్గా అవగాహన కల్పించకపోవడంతో ప్రజల నుండి స్పందన కరువైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతులు త్వరలో పూర్తిచే యిస్తానన్న కోలన్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కాలనీలు బస్తి ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డికి తెలియజేసి వినతిపత్రాలు అందజేశారు.అనంతరం హన్మంతన్న సానుకూలంగా స్పందించి సదురు అధికారులతో మాట్లాడి విలైయింత త్వరలో పనులు పూర్తి చేయిస్తానని తెలిపారు.



# పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే వివేకానంద

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 22వ వార్డుకు చెందిన డ్రీమ్ వ్యాలీ, ఇందిరమ్మ కాలనీ ఫేస్ - 1, గ్రీన్ పార్క్ కాలనీవాసులు మాజీ వార్డు సభ్యులు సంధ్య హనుమంతరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి ఆయా కాలనీలలో మాలిక వసతులు అన్ని దాదాపు పూర్తయ్యాయని, అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్డు నిర్మాణం, డ్రీమ్ వ్యాలీ నుంచి ఔటర్ రింగ్ రోడ్డుకు లింక్ రోడ్డు ఏర్పాటు, ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 లో మంచినీటి స్టోరేజ్ కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నగర శివారు మున్సిపాలిటీ లైన దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరిగిందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకేమైనా పనులు మిగిలిపోయి ఉంటే త్వరలోనే చేపట్టి పూర్తి చేస్తామన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే మౌలిక వసతులైన సిసి రోడ్డు, వాటర్ ట్యాంక్, లింకు రోడ్డు పనులను త్వరీతగతిన చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.



# ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి

ప్రజా గొంతుక /హైదరాబాద్ /జూన్ /12

గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ వద్ద చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ పయనమైన విమానం కొద్దిసేపట్లోనే ఒక కాలేజీ భవనంపై కుప్పకూలడం, ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మృతి చెందడం బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరుగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.



# విమాన ప్రమాదంపై సామాజిక సేవకురాలు పద్మజ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న విమాన ప్రమాదంపై ప్రముఖ సామాజిక సేవకురాలు పద్మజ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ఆమె ప్రార్థించారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా సహాయక చర్యలను విస్తృతంగా చేపట్టాలని ఆమె కోరారు. ఈ విషాదకర ఘటన బాధిత కుటుంబాలను తీవ్రంగా కలిచివేసిందని, వారికి నైతికమైన అండగా నిలవాల్సిన అవసరం ఉందని ప్రముఖ సామాజిక సేవకురాలు పద్మజ రెడ్డి పేర్కొన్నారు.



# జోగులాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం 13వ తేదీన...

.-తెలంగాణ రాష్ట్ర వ్యవసా య,రైతు సంక్షేమ కమిషనర్ చైర్మన్ఎం.కోదండరెడ్డిపర్యటించనున్నారని...జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక):

పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుటన్‌పల్లి గ్రామంలో సాగు పత్తి విత్తనాల పంటలపై ఉత్పత్తి సంబంధిత క్షేత్రస్థాయి పరిస్థితు లను సమీక్షించి,రైతుల నుంచి వారి సమస్యలను నేరుగా తెలుసుకో వడానికి చైర్మన్ గ్రామాన్ని సంద ర్శించి,రైతులతో ముఖాముఖి చర్చించనున్నారు. తదనంతరం ఉదయం 11:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విత్తన పత్తి పంటకు సంబంధించిరైతులుఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి,వాటికి పరిష్కారానికి సమావేశం నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని రైతులు,విత్తన సంస్థల ప్రతినిధులు,విత్తన ఆర్గనైజర్లు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్ కు వినతి పత్రాలనుసమర్పించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# రైతులకు అండగా భూభారతి

రైతుల యొక్క పట్టా పాస్ పుస్తకాలలో తప్పులుంటే భూభారతిలో సరిచేస్తాం
డిప్యూటీ తాసిల్దార్ మాధవి గండీడ్ జూన్ 12 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని బైస్ పల్లి గ్రామపంచాయతీలో గురువారం నాడు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించిన రెవెన్యూ అధికారులు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి మాట్లాడుతూ ధరణి లో రైతుల పేర్లు తప్పులు ఉంటే భూభారతిలో సరి చేయడానికి అవకాశం ఉంది రైతులందరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, రైతుల యొక్క పట్టా పాస్ పుస్తకాలలో పేర్లు తప్పులు ఉంటే, పేరు కరెక్షన్ చేయడానికి పట్టా భూమి, సీలింగ్ పట్టాగా, లేదా గవర్నమెంట్ పట్ట భూమిగా నమోదు అయి ఉంటే సరి చేయడానికి దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు తెలిపారు, రైతులు పెట్టిన దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్లో భూభారతిలో తప్పొప్పులను సరిచేసి రైతులకు పట్టా పాస్ పుస్తకాలు అందిస్తామని తెలిపారు, రైతులకు అండగా భూభారతి ఉంటుందని ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక):



ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే మంచి మనసు..చెరగని చిరునవ్వు..కల్లాకపటం తెలియని వ్యక్తిత్వం..కల్మషం లేని ఆదరణ..చెడు తలంపు ఎరుగని మనస్తత్వం..ప్రేమాభిమానాలు కురిపించే నైజం..ఇవన్నీ కలబోసే ఏకైక వ్యక్తిత్వం కలిగిన ..మనసు..”నుంచి వచ్చే పిలుపు..., పిలుపు లోని ఆప్యాయత.. ఆప్యాయతలోఅనురాగం..అనురాగం లో అభిమానం..అభిమానం తో ఆపేక్షతో కలబోసిన మమతలుఅన్ని ఒకచోటకలిస్తేనే..అదేమా గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అన్న కు మరొకసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీనియర్ జర్నలిస్టు రామాంజనేయులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025

# కాళేశ్వరంతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన కేసీఆర్ గారికి భారతరత్న పురస్కారం అందించాలి : ఎంపీ వద్దిరాజు

ఏరువాక పౌర్ణమి సందర్భంగా కర్ణాటక రాయచూరులో ఉద్వేగ భరిత ప్రసంగం 12/06/2025
వ్యవసాయాన్ని,రైతన్నలను గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ గారిని కాళేశ్వరం కమిషన్ విచారించడం తీవ్ర అభ్యంతరకరం: ఎంపీ వద్దిరాజు




కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించి బీడు వారిన రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇందుకు భిన్నంగా కాంగ్రెస్ పాలకులు కమిషన్ ఏర్పాటు చేసి కేసీఆర్ ను విచారించడం అక్రమం, అన్యాయం, తీవ్ర అభ్యంతరకరమన్నారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ రికార్డ్ సమయంలో నాలుగేళ్లలోనే పూర్తి చేయించి 2కోట్ల 42లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీళ్లిచ్చి చెరువులు,కుంటలు నింపి, భూగర్భ జలమట్టాలను బాగా పెంచి రాష్ట్రాన్ని ఆకుపచ్చగా తీర్చిదిద్దారని ఎంపీ రవిచంద్ర వివరించారు.సమైక్య రాష్ట్రంలో దండుగ అనుకున్న వ్యవసాయాన్ని తెలంగాణ సాధించాక కేసీఆర్ ఆచరణలో పండుగ చేసి నిరూపించారని ఎంపీ వద్దిరాజు తెలిపారు.రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతుల కష్టాలను కడతేర్చి దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ ను భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా కర్ణాటకలోని రాయచూరులో గురువారం జరిగిన ముగింపు ఉత్సవాలకు ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు సీ.విఠల్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు, రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు,దివి రాంకుమార్ తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాయచూరు మున్నూరుకాపు సమాజం అధ్యక్షులు బెల్లం నర్సారెడ్డి,ముంగారు సాంస్కృతిక రాయచూరు అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల ఆధ్వర్యాన నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర,ఆయన సన్నిహితులు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి ఎడ్ల పందేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కాపులం అంటే కష్ట జీవులమని,రైతు బిడ్డలమని,అన్నదాతలమని చెప్పారు.మున్నూరుకాపు,బలిజ,కాపు,తెలగ, తూర్పు కాపు,ఒంటరి అనే వేర్వేరు పేర్లతో పిలువబడుతున్న మనమందరం అన్నదమ్ముల పిల్లలమేనని పేర్కొన్నారు.మనం దేశంలో గణనీయమైన సంఖ్యలో ఉన్నామని,వచ్చే ఏడాది జరిగే జనగణన-కుల గణన సందర్భంగా మున్నూరుకాపు అని తప్పనిసరిగా నమోదు చేసుకుందామన్నారు.మన పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దుకుంటూ వ్యాపార,రాజకీయ రంగాలలో కూడా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మున్నూరుకాపులం ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ,పరస్పర సహకారంతో రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళీకరణ విధానాలతో పెట్టుబడులు తరలివచ్చి హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా 25 ఏండ్ల నుంచి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న పాపారెడ్డికి తెలంగాణ మున్నూరుకాపు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, ఇదేవిధంగా మరో 25 సంవత్సరాలు జరుపుతూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.పాపారెడ్డి, నర్సారెడ్డిలు రవిచంద్ర,విఠల్, పురుషోత్తమ రావు,కనకయ్య,రజిత్ కుమార్,సుధీర్ కుమార్,రఘు, రాంకుమార్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,భేతి శ్రీధర్,కొట్టే వెంకట నారాయణ తదితర ప్రముఖులను పూలమాలలు,శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పోటీలలో విజేతలుగా వాటి యజమానులకు ఎంపీ వద్దిరాజు,పాపారెడ్డిలు నగదు బహుమతులు అందజేశారు.ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో చౌకీమఠ్ జగద్గురు సిద్ధలింగ మహాస్వామి,స్థానిక ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపు కలెక్టర్ ఆధ్వర్యంలో జరగబోయే సమావేశానికి రైతులు హాజరుకావాలి..

- సీడ్ కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా మోసపోయిన రైతులందరూ సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చిన...
- ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక ):




గద్వాల జిల్లా కేంద్రంలోని రేపు జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరగబోయే సీడ్ పత్తి రైతుల సమావేశం లో కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా మోసానికి గురై నష్టపోయిన విత్తనపత్తి రైతులు అందరూ రేపు జరగబోయే సమావేశంలో పాల్గొనాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేఖర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విత్తనపత్తిని సాగు చేస్తూ ఆర్గనైజర్లు మరి కంపెనీ చేతిలో మోసపోయి నష్టపోయిన విత్తనపత్తి రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారికి గత కొద్ది రోజుల క్రితం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీడ్పత్తి రైతులతో కలిసి వినతి పత్రం అందజేసి సీడ్ పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరగా కంపెనీలు మరియు ఆర్గనైజర్ల, రైతులతో కలిసి సమావేశం నిర్వహిస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు.నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సిడి పత్తి రైతుల తరఫున కంపెనీ మరియు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై గత దశబ్దాల నుండి రైతుల పక్షాన పోరాటం చేస్తున్నామని తెలిపారు. రైతులతో ఒప్పందాలు చేసుకొని,పెరిగిన పెట్టుబడికి అనుగుణంగా రేట్లు పెంచాల ని జీఓటి ఫలితాల్లో అవకతకా లను నిరోధించి,దూదిని రైతుల ఎదురుగా తూకం వేయాలని మార్కెట్ రేట్ల ప్రకారం రైతులకు రేటు ఇవ్వాలని,విత్తన పత్తి పంటకు ఇచ్చిన అడ్వాన్స్ పై వడ్డీలు వసూలు చేయకూడదన్నారు. అక్రమంగా రైతుల భూములను దౌర్జన్యంగా గుంజుకోవడం మానుకొని,జీవోటీ ఫలితాలు వచ్చిన రెండు నెలల లోపే రైతులకు పేమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులతో ఒప్పందాలు చేసుకొని పెరిగిన పెట్టుబడికి అనుగుణంగా రేట్లు పెంచాలి.డిమాండు- జీఓటి ఫలితాల్లో అవకతకాలను నిరోధించి,దూదిని రైతుల ఎదురుగా తూకం వేయాలి.- అక్రమంగా రైతుల భూములను దౌర్జన్యంగా గుంజుకోవడం మానుకోవాలి.- జీవోటీ ఫలితాలు వచ్చిన రెండునెలల లోపే పేమెంట్ ఇవాలి..కావున రేపు జరగబోయే ఈ సమావేశానికి ఆర్గనైజర్ల ద్వారా మోసపోయి నష్టానికి గురైన విత్తనపత్తి రైతులు అందరూ రేపు జరగబోయే సమావేశానికి రైతులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు మీసాల కిష్టన్న, దొడ్డన్న, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా బోధన

పాఠశాల పునః ప్రారంభంలో భాగంగా చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం.ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోసిగి భారతమ్మ,పంచాయతీ కార్యదర్శి రమాదేవి చేతులమీదుగా పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థిని విద్యార్థులకు అంది ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పర్వతపురం వెంకటయ్య మాజీ డిప్యూటీ సర్పంచ్,కోస్గి సంతోష గ్రామ డ్వాక్రా మహిళ అధ్యక్షురాలు, కోసిగి అమృతయ్య గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు,కొండ నీలయ్య మండల కాంగ్రెస్ నాయకులు,కొండ గోపాల్ మాజీ వార్డ్ మెంబర్,నీరటి లక్ష్మణ్,కొండ రఘు,పుట్టపాటి శ్రీనివాస్,అంజి,బాలయ్య,లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, దస్తయ్య,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో బూట్ క్యాంపునువిజయవంతం చేద్దాం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక ):



గద్వాల్ స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావాసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూట్ క్యాంప్ జూన్ 15, 2025 (ఆదివారం)న వనపర్తిలోని జయశంకర్ అకాడమీ, జంగిడిపురం వద్ద జరుగుతోంది.ఈ క్యాంప్‌లో అక్షరం (విద్య), ఆరోగ్యం, మరియు ఆర్థిక సాధికారత వంటి కీలక అంశాలపై చర్చించబడుతుంది. ఇది సమాజ సాధికారత దిశగా ఒక గొప్ప అడుగు అవుతుంది.ముఖ్య అతిథి గా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ రిటైర్డ్, వీఆర్ఎస్ అనంతరం స్వేరో ఉద్యమ మార్గదర్శకులు)మీ అందరి ఉత్సాహపూరిత పాల్గొనలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.తేదీ: జూన్ 15, 2025 (ఆదివారం) సమయం: ఉదయం 10:00 గంటలకు స్థలం: జయశంకర్ అకాడమీ, జంగిడిపురం, వనపర్తి 509103 దయచేసి ప్రతి ఒక్క స్వేరో మరియు ఇతర సామాజిక ఉద్యమ నాయకులు అందరూ కూడా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం స్వేరో ను ముందుకు తీసుకెళ్లి దిశగా ఈ బూట్ క్యాంప్ ను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా వచ్చి ప్రత్యేక అక్షరం, ఆరోగ్యం, మరియు ఆర్థికం మరియు ఆత్మగౌరవం ,,మరియు తదితర అంశాల గురించి ఈ బూత్ క్యాంపులో చర్చించడం జరుగుతుం దికాబట్టిఅందరుకూడాపాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నామని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునంద్ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోజ్ జిల్లా నాయకులందరూ కూడా పాల్గొని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ కమిటీ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 12:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పోతులబొగూడ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపికైన అర్హులైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను గురువారం రోజున మండల పిఎసిఎస్ చింతల చింతల వెంకటరామిరెడ్డి , వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ,పంచాయితీ కార్యదర్శి గాయత్రీ మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారా అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శరభయ్య ,విశ్వనాథం ,చాపల బిక్షపతి ,కొల్చిల్మే ఆగమయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ శంకరయ్య పార్థివదేహాన్నికి...

పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలోని బుర్దపేట కి చెందిన రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ శంకరయ్య సార్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చడం జరిగినది. ఎమ్మెల్యే గారి వెంట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు జి వేణుగోపాల, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ఉరుకుంద చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కీ.శే గట్టు భీముడు అన్న 6వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం బల్గేరా గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కీ.శే గట్టు భీముడు అన్న 6వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆయన ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించిడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, జి. వేణుగోపాల , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ , రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ఉరుకుంద చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్, రామకృష్ణ నాయుడు,వారి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రాజెక్టు తేగడ సెక్టార్ రైస్ పేట 1 అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగినది.సుబ్బంపేట సెక్టార్ సాలిబజార్ రేగుంట అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాంలో భాగంగా 14-18 సం కిశోర బాలికల రక్తహీనత నివారణకు ఇందిరమ్మ అమృతం పేరున పల్లిపట్టీ మిల్లెట్ పట్టి కిశోర బాలికలకు రోజుకు ఒకటి చొప్పున 15 రోజులకు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ చైతన్య మేడం మాట్లాడుతూ కిశోర బాలికలు రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారమును,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ చైతన్య మేడం సూపర్వైజర్లు స్వరూప రాణి, ఆదిలక్ష్మి,ఏఎన్ఎం లలిత,లక్ష్మి అంగన్వాడీ టీచర్లు సత్యవతి, వెంకటరమణ, శమంతకమణి.కిషోర్ బాలికలు గర్భిణీలు.ఆశా వర్కర్లు పిల్లల తల్లి తండ్రులు.తదితరులు పాల్గొనడం జరిగినది.



# మండల కేంద్రంలో కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 12:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శివంపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఆయన మాట్లాడారు.జిల్లా పరిషత్ హై స్కూల్లో 17 క్లాస్ రూమ్స్ ఉన్నాయని , హై స్కూల్ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, జూనియర్ కాలేజ్ నిర్వహణకు రెండు గదులు అవసరం ఉన్న పక్షంలో పరిశీలించడం జరిగిందని,ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి,మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్, ప్రధానోపాధ్యాయులు బాల చంద్రం తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 12,

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బస్ రోడ్ లో ఉన్న మండల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి ఈఎస్ఐ రోడ్ వరకు సుమారు 25.00 లక్షలతో వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఈరోజు స్థానిక నాయకులు,బస్తీ వాసులతో కలిసి పరిశీలించి కాంట్రాక్టర్ తో మాట్లాడి ఎక్కడ నాణ్యతలో రాజీ లేకుండా పని చెయ్యాలి అని,ఎక్కడైనా నాణ్యత లోపం కనిపిస్తే ఊరుకునేదే లేదు అని గట్టిగా హెచ్చరించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే సెంటర్ డ్రైనేజీ పూర్తి కాగానే చుట్టుప్రక్కల గృహవాసులు వెంటనే తమ ఇంటర్నల్ లైన్ మెయిన్ లైన్ లోకి కలుపుకోవాలి అని,ఇవ్వని పూర్తి అవుతే సీసీ రోడ్ పనులు ప్రారంభిస్తాం అని హామీ ఇచ్చిన కార్పొరేటర్ .వారితో ఆత్మ కమిటీ డైరెక్టర్ కవలి నగేష్,మాజీ ఏఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్,మైనారిటీ అధ్యక్షులు హబీబ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీటర్,రాంజీ,ఎల్వర్తి మల్లేష్,బైకన్ నవీన్ యాదవ్,రమేష్,హన్మంతు,నర్సింహ తదితరులు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న చౌటుప్పల్ నారాయణ స్కూల్

నలపరాజు రమేష్ బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో కంచరకుంట కాలనీలో వున్న నారాయణ స్కూల్ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి దానికి విరుద్ధంగా నారాయణ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభించడం జరుగుతుంది. కావున తక్షణమే స్కూల్ పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి మునుగొడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జూన్ 12,

మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ కాలనీలో రెండు రోజులుగా పడివున్న ఓ వ్యక్తిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విచారణలో, ఆ వ్యక్తి బిక్షాటన చేస్తూ జీవించేవాడిగా గుర్తించారు. వెంటనే అతడిని స్థానిక పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ పోస్ట్‌మార్టం అనంతరం అతనికి అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఎండీర్ ఫౌండేషన్ కార్యాలయాన్ని సంప్రదించగా, వారి ఆధ్వర్యంలో చనిపోయిన వ్యక్తికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎన్నో అనాధ శవాలకు నిరంతరం అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని, ఇది ఎండీర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ దేవేందర్ రాజు ఆర్థిక సహాయంతో కొనసాగుతుంది అని నిర్వాహకులు తెలిపారు.



# సోషల్ మీడియా రవి అన్నకి పెళ్లిరోజు ప్రత్యేక శుభాకాంక్షలు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరూ మండల గ్రామానికి చెందిన సోషల్ మీడియా రేవతి రవి అన్న పెళ్లిరోజు సందర్భంగా, ధరూరు మండల ప్రజలు మరియు అలాగే జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు ఆయన ఇటువంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి...

.-జిల్లాను బాల కార్మిక రహిత ప్రాంతంగా మార్చే దిశగా పని చేయాలని...
.-జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక ):

గురువారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికులుగా మారుతున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.చట్టానికి వ్యతిరేకంగా బాలలను పనిలో చేర్పించుకుంటే శిక్ష తప్పదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, డి సి పి ఓ నరసింహులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025



# విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన...

– పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రేవతి...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం ధరూరూ మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పరుమాల రేవతి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు,ఏకరూప దుస్తులను పంపిణి చేయడం జరిగింది...ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో పూర్తిగా ఉచితంగా అందజేస్తోంది... ప్రైవేటు,కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం అందిస్తుందని, ప్రతి ఒక విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలను పంటపొలాలో పనులకు ఇతరత్రా పనులకు పంపకుండా పాఠశాలకు పంపాలని రేవతి సూచించారు...ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజు,సేర్ప్ ఆర్డినేటర్ నవీన్,అంగన్వాడీ సత్యమ్మ పాల్గొన్నారు...



# పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసినరాష్ట్రమహిళా కాంగ్రెస్ నాయకురాలు.. బిరుదోజు ఉష

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:12

నల్లగొండ జిల్లా నాంపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీచేసిన రాష్ట మహిళ కాంగ్రెస్ నాయకురాలు బిరుదోజు ఉష ,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే మహిళలు కాబట్టి వాళ్ళు అడిగిన కోరిక తీర్చాలనుకున్న వాళ్లు రోడ్లు బాగా చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం అందుకే నాకు తోచిన సహాయం చేయాలనిపించింది వాళ్ళు అడిగిన కోరికను కాదనకుండా చీరలు పంపిణీ చేయడం జరిగింది



# విద్యార్థులకు బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్ అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 12:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పాంబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున నోట్ బుక్స్, టెక్ట్స బుక్స్ మరియు యూనిఫామ్స్ పంపిణి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్ రావు మరియు ఉపాధ్యాయులు కుమార్ , శ్రీధర్ రావు , వేణుగోపాల్ రెడ్డి , వామన శర్మగారు, చెన్న , జగదీశ్వర్,మరియు శ్రీవాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్







బోనకల్ మండలంలో గల వివిధ గ్రామాలలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గత మూడు రోజులుగా అనగా 10, 11 మరియు 12 వ తేదీలలో చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో భాగంగా మొదటి రోజు యుక్త వయసు బాల బాలికలతో క్రై సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల సంఘాలలో బాల కార్మిక వ్యవస్థ, దాని పర్యవసనాలు మరియు వాటిని ఎదుర్కొనే పద్ధతుల గురించి పిల్లల చేత అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. రెండవ రోజు అదే బాలల సంఘ సభ్యులతో వారి గ్రామాలలో బాల కార్మికులు ఉండే హాట్ స్పాట్లను గుర్తించే విధంగా డ్రాయింగ్ లు వేయించి పిల్లల్లో అవగాహన కల్పించారు. వీటితోపాటు తల్లిదండ్రుల సమూహాలలో ఈ బాల కార్మిక వ్యవస్థ గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.మూడవ రోజు అనగా (జూన్ 12) వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ రూపొందించిన గోడ పత్రికను మండల రెవెన్యూ అధికారి శ్రీమతి రమాదేవి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిలి వెంకన్న ఆవిష్కరించారు. బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోవిందాపురం ఎల్, ముష్టికుంట్ల, ఆళ్ళపాడు, కలకోట, బోనకల్ గ్రామాలలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఆయా గ్రామాల టీచర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులతో పిల్లలు బడిలో పెద్దలు పనిలో పిల్లల చేతులు ఉన్నది పలక బలపం పట్టడానికి అంటూ ప్లకార్డులు చేతబట్టి ఆయా గ్రామాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. బోనకల్లులో నిర్వహించిన ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, లేబర్ ఆఫీసర్ చందర్ రావు, హెడ్మాస్టర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు లక్ష్మి తిరుపతమ్మ, క్రై సంస్థ బాధ్యులు కే విజయ్ కుమార్, కరుణ, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి లాల్ బి ఉషా, కార్తీక్ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బోనకల్ లో ఉన్న అన్ని షాపులలో పోలీస్ డిపార్ట్మెంట్ లేబర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో క్రై సంస్థ బాధ్యులు రెస్క్యూ నిర్వహించి షాపుల యజమానులకు 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని అలా పెట్టుకుంటే చట్టపరంగా జరిమానా మరియు శిక్షలు విధింపబడతాయని అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఏ. రామ్ చందర్ తో పాటు క్రై సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టు లను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలి.

యంగల ఆనందరావు..... ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్





మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పూర్తి చేయాలనుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలని సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను కోరారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికను రహస్యంగా చేయాల్సిన అవసరం ఏందన్నారు. ఎవరైతే నిజమైన అర్హత కలిగి ఉన్నారో వారిని అధికారులు లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లయితే వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించాల్సిన అవసరం ఉందన్నారు. అలా అంటించడం వలన మొదటి లిస్టులో ఎవరికి ఇల్లు రెండవ లిస్టులో ఎవరికి వస్తుందో అసలు వస్తుందో రాదో అనే విషయాలు తేటతెల్లమవుతాయన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఈ నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కాల్సిందేనన్నారు. జూన్ 2న రాజావ్ యువ వికాసం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని మరలా దాన్ని వాయిదా వేయటంలో ఆంతర్యమేంటో తెలియ చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ దేని అన్నారు. కెసిఆర్ తెచ్చిన అప్పుల కారణంగా రాష్ట్రంలో కొంత లోటు బడ్జెట్ ఉన్న మాట వాస్తవమేనని ఆ సాకుతో సంక్షేమ పథకాలు అమలు చేయటంలో ఆలస్యం వహించడం తగదు అన్నారు. మండలంలో నిర్మించదలచిన ఇందిరా డైరీ, ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ ఎప్పుడు నిర్మిస్తారో తెలియ చెప్పాలన్నారు. రాష్ట్రానికి కనీసం 1000 కోట్లు కూడా కేటాయించని కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడుకోవడం సమయం వృధా అన్నారు. బిజెపి నాయకులకు తెలంగాణ రాష్ట్ర మీద ఆవగింజంతైన ప్రేమ లేదన్నారు. వారికి చీము నెత్తురు ఉంటే మోడీ దగ్గరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రానికి పదివేల కోట్ల రూపాయలకు తగ్గకుండా నిధులు తీసుకురావాలన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామం నుండి రాపల్లికి మధ్యలో రోడ్డు కొరకు రెండు గ్రామాల ప్రజలు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న కొత్త కొత్త రోడ్లకు శంకుస్థాపనలు చేస్తున్నారు కానీ ఆ రెండు గ్రామాలను కలిపే రోడ్డు మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకుల సీత కన్ను కారణంగా ముందుకు సాగటం లేదన్నారు. మండలంలోని ప్రజల ఎదుర్కొనే సమస్యలపై రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. 17వ మండల మహాసభలో ఆయనను తిరిగి మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్న సిపిఐ సభ్యులకు, జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జెక్కుల రామారావు, మండల కౌన్సిల్ సభ్యులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు తదితరులు ఉన్నారు.

# గంజాయి పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, ఆర్టిఏ కార్యాలయం కూనవరం రోడ్డు మరియు గోదావరి బ్రిడ్జి ఎక్సైజ్ చెక్పోస్ట్ వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్,ఏ ఈ ఎస్ తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం ఎస్సై శ్రీహరి రావు.సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించి రెండు ద్విచక్ర వాహనాల పైన తరలిస్తున్న ఎండు గంజాయి 4.274 కేజీలను ఆరుగురు వ్యక్తుల పట్టుకోవడం జరిగింది వీరి వద్ద మూడు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగింది. పట్టుబడిన వారిలో ముగ్గురు మైనర్లు పాల్వంచకు చెందినవారు కాగా ఆంధ్రప్రదేశ్లోని ఏలూరుకు చెందిన పసుపులేటి నాగ కుమార్ ,వంజరపు శ్రీనివాస్, ఆయనపల్లి అభిషేక్ లను స్థానిక ఎక్సైజ్ స్టేషన్ భద్రాచలం నందు కేసు నమోదు నిమిత్తం తరలించినట్టు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై. సిహెచ్ శ్రీహరి రావు తెలిపారు.ఒడిస్సా లోని మల్కాన్గిరి నుంచి పాల్వంచకు, ఏపీలోని ఏలూరుకి పట్టుబడిన గంజాయి తరలిస్తున్నట్టు సమాచారం మేరకు వీరిని పట్టుకున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం,బాలు కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్,విజయ్ కుమార్, హరీష్,వీరబాబు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

వలిగొండ జూన్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామ శివారులో మూసి బ్రిడ్జి తర్వాత హెచ్.పీ పెట్రోల్ బంక్ దగ్గర గురువారం తెల్లవారుజామున ఒంటిగంట 30 నిమిషముల సమయంలో వలిగొండ పోలీసులు నైట్ పెట్రోలింగ్ చేస్తుండగా ఒక కారు పార్కు చేసి ఉంది. పోలీసులు కారును పరిశీలించి చూడగా డ్రైవర్ సీట్ లో ఉన్న వ్యక్తి మరణించి ఉన్నాడు. శరీరం మీద ఎలాంటి గాయాలు లేకపోవడంతో హార్ట్ స్ట్రోక్ వచ్చి చనిపోయి ఉంటాడని ,పోలీసులు వెంటనే రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన వ్యక్తి బండారి కృష్ణ తండ్రి నరసింహారావు గ్రామము శివరాజా నగర్ దర్శి ప్రకాశం జిల్లాకు చెందిన వారు గా పోలీసులు గుర్తించారు.కేసు రిజిస్టర్ చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై వి యుగేందర్ గౌడ్.తెలిపారు.

# విద్యుదాఘాతంతో.. రెండుఆవులు మృతి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని తూర్పు గార్లపాడు గ్రామంలో వ్యవసాయదారుడు రామచంద్రుడు అనే వ్యక్తివి రెండు ఆవులు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి అలాగే గురువారం చోటుచేసుకుంది. బి.రామచంద్ర ఆవులువ్యవసాయ పొలం వద్ద ఆవులను మేపుతున్నాడు. ఈక్రమంలో రామిరెడ్డి పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం కు రక్షణ కంచె లేకపోవడంతో .. విద్యుత్ సరఫరా ఉన్న వైర్లకు ఆవులు తగిలి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. రెండు ఆవులు మృతి చెందడంతో బాధితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పాడి ఆవులు విలువ రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని పాడిరైతు ప్రభుత్వాన్ని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైతులకు అండగా భూభారతి

రైతుల యొక్క పట్టా పాస్ పుస్తకాలలో తప్పులుంటే భూభారతిలో సరిచేస్తాం
డిప్యూటీ తాసిల్దార్ సంతోష్ కుమార్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



గట్టుఇప్పలపల్లి లో భూభారతి కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ జోలం జంగమ్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, పాల్గొని వివిధ గ్రామాలలో భూ సమస్యలను డిప్యూటీ తాసిల్దార్ సంతోష్ కుమార్ కి వివరించడం జరిగింది కొన్ని గ్రామాలలో నక్షరోడ్లు హద్దులు మార్చి రిజిస్ట్రేషన్లు చేసిన విధానాన్ని డిప్యూటీ తాసిల్దార్ కి వివరించడం జరిగింది వారిపై అధికారులు వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులపై మరియు చేసుకున్న వ్యక్తులపై చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది కొంతమంది అక్రమంగా భూకబ్జర్వ్ చేసిన వ్యక్తులు మ్యాపు వేసి రిజిస్ట్రేషన్ చేసిన విషయాన్ని డిప్యూటీ తాసిల్దార్ కి వివరించగా అతను ధరణిలో మ్యాపు వేసే పద్ధతి లేదు వీలు ఇలా చేసుకున్నారు అని వీరన్న పల్లి గ్రామ ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని డిప్యూటీ తాసిల్దార్ తెలియజేయడం జరిగింది ఈ ఒక కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ వెంకటయ్య లింగం గౌడ్ బేకరీ సాయి రెడ్డి కిషన్ వాల్మీకి మాధవరెడ్డి విన్నాళ్ల యాదయ్య వెన్నెల మహేష్ రాములు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం వానాకాలం 2025-26) కు దరఖాస్తు చేసుకోవాలి.

మండల వ్యవసాయ అధికారి కనకం సాయిదీక్షిత్..... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు వానాకాలం రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు 1) పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్2) ఆధార్ కార్డు జిరాక్స్3) బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ 4) దరఖాస్తు ఫారం పైన తెలుపబడిన పత్రాలను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) కి సమర్పించాలి. 05-06-2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూపరిపాలన ప్రధాన కమిషనర్(సీ సీ ఎల్ ఏ) నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులు.గతంలో రైతు భరోసా పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు అని తెలిపారు.





# గులాబీ పూలతో. ప్రభుత్వ బడికి స్వాగతం

ప్రజాగొంతుక (పాపన్నపేట,జూన్ 12)

పాపన్నపేట మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు గురువారం పున:ప్రారంభ మయ్యాయి.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరి కొత్తగా ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు గులాబీ పూలతో స్వాగతం పలికారు.అనంతరం పాఠ్య పుస్తకాలు,రాత పుస్తకాలు వారికి అందజేశారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు,మహేశ్వర్,ఉపాధ్యాయులు నర్సింలు,నాగరాజు,అంజాగౌడ్,తదితరులు ఉన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:12

చిన్నారులను ఆశీర్వదించిన, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, తెలంగాణ ఉద్యమకారుడు,పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తన్నీరు,సతీష్- శ్రీలత, కుమార్తెలు, జ్ఞాన ప్రసన్న - జ్ఞాన శ్రేష్ఠ, చిన్నారుల నూతన పట్టు వస్త్ర అలంకరణలో పాల్గొన్న చిన్నారులను ఆశీర్వదించిన నందికొండ మున్సిపాలిటీ, నాయకులు, మైలపల్లి రమణ, మంద కిషోర్, తేజ, తదితరులు పాల్గొన్నారు

# గుజరాత్ విమాన ప్రమాదంపై సెక్రటేరియట్ అసోసియేషన్‌జనరల్‌సెక్రటరీప్రేమ్‌తీవ్రదిగ్భ్రాంతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- గుజరాత్ రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాదంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రేమ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాసాల మీద కుప్పకూలిన విమానం వల్ల ప్రయాణికులు, సామాన్య ప్రజలు, వైద్య విద్యార్థులు మృతి చెందిన విషయం ఎంతో దురదృష్టకరం అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని ప్రేమ్ తన సందేశంలో పేర్కొన్నారు.

# తలసేమియ వ్యాధి తోభాదపడుతున్న చిన్నారులకి రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి

మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) :షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:12

తలసేమియ వ్యాధి తో భాదపడుతున్న చిన్నారులకి రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి మున్సిపల్ కమిషనర్యం.రామదుర్గారెడ్డి హాలియా అమీర్అలీ సేవలు అభినందనీయంయండి.బాబోద్దిన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు రక్తదానం చేయండి ప్రాణదాత గా నిలవండిఅమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 15 ఆదివారం రోజున హాలియాలో సుమంగళీ పంక్షన్ హాల్ లో నిర్వహించే తలసేమియ వ్యాధి భాదితుల సహాయార్థం రక్తదాన శిబిరంలో యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని హాలియా పట్టణ మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి పిలుపునిచ్చారుశ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదంతో పలురకాల సేవా కార్యక్రమాలను అమీర్ అలీ ఫౌండేషన్ నిర్వహించడం అభినందనీయం అని మాజీ మండల కో ఆప్షన్ సభ్యులుయండి.బాబోద్దిన్ అన్నారు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్వెంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ మా ఇంటికి వస్తే మాకేంతేస్తారుఇంటికి వస్తే మాకేం ఇస్తారు అనే ధోరణి నేటీ సమాజం లో కనబడుతుంది ఇటువంటి తరుణంలో ఒక సాధారణ వ్యక్తి తనలాంటీ ఆలోచన కలిగిన పదిమంది సహకారంతో అమీర్అలీ ఫౌండేషన్ స్థాపించి ఆనారోగ్యం తో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం చలికాలం లో బస్టాండ్ ఆవరణలో పడుకునే వృద్ధులకు దుప్పట్లు బోజనం అందివ్వటం అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం అన్నారుఈ కార్యక్రమం లో అమీర్అలీ ఫౌండేషన్ సభ్యులు అమీర్అలి మాట్లాడుతూ తలసేమియ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకూ మేము చేసే ప్రయత్నం ఇదీ తలసేమియ వ్యాధి భాదితులైన చిన్నారులకూ నెల రోజులకి ఒకసారి రక్త మార్పిడి చేయడం తప్పనిసరిమనం చేసే రక్తదానం ఒక చిన్నారి ఆయుష్షు పెరిగేందుకూ ఆధారం ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు వస్తేరక్త కొరత లేని రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టిస్తూంది అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏడు కొండలు కృష్ణ గౌస్ బాబ పాల్గొన్నారు







# వైభవంగా శ్రీ లక్ష్మీ వైకుంఠ నారాయణుడి పుష్పరథోత్సవం...

అలంపూర్ నియోజకవర్గం జూన్ 12 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం మండల కేంద్రమైన రాజోలిలో కొలువైన శ్రీ లక్ష్మీ వైకుంఠ నారాయణస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి నిర్వహించిన పుష్ప రథోత్సవం వైభవంగా జరిగింది. వేలాది భక్తులు గోవిందా గోవిందా అంటూ ..బ్రాహ్మణ వేద మంత్రోచ్చారణాల మధ్య పుష్పాలంకరణలతో తయారు చేసిన రథంపై శ్రీదేవి, భూదేవి, లక్ష్మీదేవి సమేత శ్రీ వైకుంఠ నారాయణ స్వామి వారు కొలువుదీరిన పుష్ప రథం ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా బయలుదేరే సమయంలో అనుకోకుండా భగవంతుని కటాక్షంతో భారీ వర్షం కురిసిన నేపథ్యంలో కూడా..స్వామి వారి పుష్ప రథోత్సవం ప్రధాన వీధుల గుండా బస్టాండ్ మీదుగా ఆంజనేయ స్వామి ఆలయం వరకు రాత్రంతా భక్త మహాశయులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఆలయ నూతన చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి మరియు సభ్యుల భాగస్వామ్యంతో రథోత్సవం కనుల విందుగా నిర్వహించడం జరిగింది. ఇదే క్రమంలో కర్నూలు జిల్లా పెండేకల్ మరియు పెరవలి గ్రామాల నుండి ప్రత్యేకంగా పిలిపించిన 70 మందిని బ్యాండ్ భజంత్రీయుల వారిని రెండు బృందాలుగా నిర్వహించి ,ఒకరి తర్వాత ఒకరు సంగీత వాయిద్యాలలో పోటీపడుతూ భక్త మహాశయులచే శభాష్.. అనిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజోలి పోలీసు వారు బందోబస్తు నిర్వహించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం వెంకటయ్య గౌడ్

విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమంలో... ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.... ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం పాఠశాల పున :ప్రారంభం అయిన వెంటనే ప్రభుత్వం నుంచి పాఠశాలకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ముందుగానే రావడంతో ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా గంధం వంశీ అంత్యక్రియలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం గారపాడు గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు గంధం వంశీ అకాల మరణంతో ఆయనకు భార్య మూడు నెలల బాబు ఒక అన్న తమ్ముడు తల్లిదండ్రులు ఈ అకాల మరణం ఒక సైనికులాంటి రావడం చాలా బాధాకరం అదేవిధంగా ఈ మండలంలో బి ఎస్ పి వాటిని బలోపేతం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఈ నాయకుడు అంత్యక్రియలు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటేశ్వర నాగరాజు వివిధ పార్టీ మండల నాయకులు వైసిపి మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు గార్లపాడు ఎస్సీ కాలనీ కాంగ్రెస్ నాయకులు అదేవిధంగా గార్లపాడు టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజారావు తదితరులు గంధం వంశీకి అంత్యక్రియలు పాల్గొని ఘనంగా నిర్వహించారు వారికి వైఎస్ఆర్ పార్టీ తరఫున వారి కుటుంబంలో గంధం పుల్లయ్య ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకుడు వారి తమ్ముడు గంధం ఆనంద్ జనసేన పార్టీలో పని చేస్తూ వారి కుటుంబం మొత్తం పార్టీలకు పని చేసేవారు వారికి భగవంతుడు మంచి చేకూర్చాలని కోరుకుంటున్నాం.

# విమాన ప్రమాదం దురదృష్టకరం డా. యం. రాజీవ్ స్పందన

మెడికల్ విద్యార్థుల మృతి హృదయవిదారకం
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ విషాదకర సంఘటనపై డా. యం. రాజీవ్ స్పందిస్తూ, “ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన. 242 మందితో బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం (విమాన సంఖ్య: %ూా%1171) కేవలం 5 నిమిషాల వ్యవధిలో కూలిపోవడం హృదయాన్ని కలచివేస్తోంది” అని అన్నారు. ఈ ప్రమాదంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది సహా మొత్తం 242 మంది మృత్యువాతపడ్డారని ఆయన తెలిపారు. ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమై ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం ఒక మెడికల్ కళాశాలపై కూలిపోవడం మరింత విషాదాన్ని కలిగించిందని చదువుతున్న అనేక మంది మెడికల్ విద్యార్థులు కూడా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని డా. రాజీవ్ వ్యాఖ్యానించారు.

# బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో అమృతకాలం వికసిత భారత్, సేవా, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల మోడీ పాలనపై మేధావులతో ఇష్టాగోష్టి కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీలోని లింగోజిగూడెం చౌరస్తా దగ్గర మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నల్గొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య ఆధ్వర్యంలో శ్రీ ఈటెల రాజేందర్ కు శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక శంకరయ్య జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు పిల్ల బుచ్చయ్య కడారి ఐలయ్య రాధారపు సత్తయ్య లగ్గొని పాండు తోకల సాయి కుమార్ కొండాపురం దుర్గయ్య కొండూరు దుర్గయ్య గట్టు మొగులయ్య, భూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, కాకులారం మల్లారెడ్డి చల్లమల్ల యాదిరెడ్డి మరియు బిజెపి వివిధ పదాధికారులు మిత్రులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అమ్మ మాట అంగన్వాడి బాట

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్గొండ జిల్లా బ్యూరో: జూన్ :12



అమ్మ మాట అంగన్వాడి బాట ద్వారా అనుముల తండ, అనుముల.1 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 3౦,4౦ పిల్లల తల్లులకు మీటింగ్ ఏర్పాటు చేసి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ,ప్రీస్కూల్ ద్వారా అందించే కార్యక్రమాలు గురించి అవగాహన అనగా,అమ్మ ఒడిఐనా అంగన్వాడి బడిలో పిల్లల అభివృద్ధికి అందించే అవకాశాలు, పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకునేందుకు రంగురంగుల బొమ్మలు కథల పుస్తకాలు, ఆట వస్తువులుపిల్లల అభివృద్ధికి దోహదపడేందుకు ప్రియదర్శిని సిలబస్ ద్వారా టీచర్ పిల్లలకు ఈ క్రింది అవకాశాలు అందిస్తారు ఇంగ్లీష్ మరియు తెలుగు రైమ్స్, కథలు వివిధ అంశాలపైన సంభాషణ, ఆటలు డ్రాయింగ్ కలరింగ్ ఆక్టివిటీస్, పిల్లల ప్రగతిని తెలియజేసే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, పిల్లలను అమ్మలా చూసుకునే టీచర్ మరియు ఆయమ్మ, ఆట పాటల తో కూడిన విద్యతో పాటు పిల్లల ఆరోగ్యం కొరకు ప్రతిరోజు ఉచితంగా పిల్లలకు, ప్రొద్దున గుడ్డు, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, అందిస్తారు, ఈ విషయాలన్నీ ప్రీస్కూల్ పేరెంట్స్ కు అవగాహన కల్పించడం జరిగింది, అలాగే ప్రతిరోజు గర్భిణీ బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచితంగా మధ్యాహ్నం భోజనం గుడ్డు పాలు అందించడం జరుగుతుంది, 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు ఇంటికి అనగా టి హెచ్ ఆర్ 1 నెలకు బాలామృతం,2.5, 16 గుడ్లు అందించడం జరుగుతుంది, పిల్లల యొక్క పోషణ స్థాయిని తెలుసుకొనుటకు ప్రతినెల అంగన్వాడీ కేంద్రలలో బరువు ఎత్తు తీయడం జరుగుతుంది, అలాగే కొత్త పిల్లని నమోదు చేసుకోవడం జరిగింది ౨, ౩, ౪, పిల్లల గృహ సందర్శన చేసి తల్లులకు ప్రీస్కూల్ విద్యపై అవగాహన కల్పించి అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ చేసేలా తల్లిని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో,మదర్స్, పిల్లలు, అంగన్వాడీ టీచర్స్ ఎస్. కవిత, ఏ. పద్మమ్మ. డి హనిమీ, పాల్గొనడం జరిగింది

# విద్యుత్ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు గా వేముల వీరేశం

ప్రజా గొంతుక హైదరాబాద్




తెలంగాణ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం, ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే ప్రభుత్వ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు.ఈ మేరకు హబ్సిగూడ లో జరిగిన సమావేశంలోతెలంగాణ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రధాన కార్యదర్శిగా మాతంగి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు.ముందుగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం నూతన కమిటీనీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.... రోజులో కొంత సమయాన్ని కేటాయించి అసోసియేషన్ సభ్యులను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. తెలంగాణ లో ఉన్నటివంటి ఏస్ సి ఎస్ టి ఉద్యోగ సంఘాలకు రక్షక కవచంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని నిర్ణయం తీసుకుంటామన్నారు.అదే విదంగా యూనియన్,ప్రభుత్వం మధ్యలో వారధిగా వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తుసుకెళ్తా అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క లకు అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందించే విధాంగా కృషి చేస్తాం అని తెలిపారు. క్రింది స్థాయి నుండి సంఘం బలోపేతని ప్రతిఒక్కరు కృషి చేయాలని సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమానికి డా.దరువు ఎల్లన్న , అంతడుపుల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ ప్రత్యేక అతిథులు గా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాతంగి శ్రీనివాస్, పి,యం రాజు, సమ్మయ్య,సుదర్శన్, సునిల్,రాములు,పి రాజనర్సు,చెన్నయ్య శ్రీరామ్, పెద్దపాక వెంకటేశ్వర్లు వందలాది ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా పండగ వాతావరణంలో పునః ప్రారంభమైన పాఠశాలలు

పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తొలి రోజు 100 శాతం ఉపాధ్యాయుల హాజరు 40 శాతం హాజరైన విద్యార్థులు, డీఈఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో పని చేయాలని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకాంక్షించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా పండగ వాతావరణంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారని, విద్యార్థులను పాఠశాలల్లోకి పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారని డిఇఓ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు,125 ప్రాథమికోన్నత పాఠశాలలు,130 ఉన్నత పాఠశాలలు, 20 కేజీబీవీలు, రెండు మోడల్స్ స్కూల్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, వివిధ గురుకుల పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని తెలిపారు. తొలి రోజు 100 శాతం ఉపాధ్యాయుల హాజరు శాతం నమోదయిందని 40 శాతం విద్యార్థులు తొలిరోజు పాఠశాలలకు హాజరయ్యారని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.



# విమాన ప్రమాద సంఘటన కలిచివేసింది

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి

షాద్ నగర్. జూన్ 12(ప్రజా గొంతుక )అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడం తీవ్ర విషాదం సృష్టించింది. ఈ ఘటనపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి స్పందిస్తూ, ఈ ఘోర ప్రమాదం తనను బాగా కలిచివేసిందని పేర్కొన్నారు.సిబ్బందితో సహా 242 మంది ప్రయాణికులతో ఉన్న ఈ విమానం, విమానాశ్రయ సమీపంలోని డాక్టర్ల హాస్టల్ మీద పడిపోయిందనీ, విమానంలో ఉన్నవారితో పాటు బిల్డింగ్‌లో ఉన్న వైద్యులు కూడా ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని అన్నారు.ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఈ తరహా ప్రమాదాలు మరి జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. అంతేకాకుండా, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# విమాన ప్రమాదం అత్యంత దిగ్భ్రాంతికరం

రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం అత్యంత దిగ్భ్రాంతికరమని రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 242 మందితో ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం నెం. %ూ%1171) అహ్మదాబాద్ నుంచి బయలుదేరి కొద్ది సేపట్లోనే కూలిపోయిందని, ఈ ఘటనలో మొత్తం ప్రయాణికులు మరియు సిబ్బంది సహా 242 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ ప్రమాదానికి సాంకేతిక లోపమే కారణమై ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా ఈ విమానం ఒక మెడికల్ కళాశాల భవనంపై కూలడం మరింత విషాదకరమని పేర్కొన్నారు. ఈ విషాద ఘట్టంలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ తన ఫౌండేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని, మృతుల ఆత్మలు శాంతి చెందాలని ఆకాంక్షించారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ.

తిరుమలాయపాలేం. ప్రజా గొంతుక న్యూస్:

తిరుమలాయపాలెం మండలం కాకరవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగుంట్ల మధుసూదన్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, వారానికి మూడు సార్లు కోడిగుడ్డుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతోపాటు ఏఐ టెక్నాలజీతో కూడిన కంప్యూటర్ విద్యను కూడా ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# యూరియా ను తక్కువ మోతాదులో అవసరం మేరకే రసాయనాలు వాడండి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలోని లింగోజిగూడెం క్లస్టర్ అంకిరెడ్డిగూడెం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ వి సునీత కోతుల మరియు పందుల వలన జరిగే పంట నష్ట నివారణ గురించి మాట్లాడారు అడవి పందుల నివారణకి సోలార్ ఫెన్సింగ్ అలాగే ప్రత్యామ్నాయ పంటలుగా సజ్జ, ఆముదం వేసుకోవచ్చు అని తెలియజేశారు. కోతుల నివారణకి కాకర, మిరప ప్రత్యామ్నాయ పంటలుగా పండించుకోవచ్చు అని తెలిపారు. డాక్టర్ కే వాణిశ్రీ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం అవసరమేరకు రసాయనాలను వినియోగించడం, సాగునీటిని ఆద చేసుకోవడం పంట మార్పిడి పాటించడం చెట్లను పెంచి పర్యావరణ రక్షించడం గురించి అవగాహన కల్పించడం జరిగింది డాక్టర్ సుజాత మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చకుండా ఎరువుగా ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు అలాగే మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ వరిలో సమగ్ర సస్యరక్షణ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ వ్యవసాయ విస్తరణ అధికారి టి ఉమామహేశ్వరి మరియు రైతులు పాల్గొన్నారు.



# ట్రినిటి హైస్కూల్ లో సరస్వతి దేవి మాతాకు పూజలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో ఈరోజు స్కూల్ రీ ఓపెనింగ్ అకాడమిక్ తరగతుల ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతూ మరియు సరస్వతి దేవి మాతకు పూలమాలలు వేసి పూజలు చేశారు విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మరియు ఉపాధ్యాయులు శివరాణి తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప అవకాశం

తాహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కే.ఎం. నారాయణ
మహమ్మదాబాద్ జూన్ 12 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ భూ సంబంధిత సమస్యలను భూభారతి చట్టం ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని అన్నారు. మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే.ఎం. నారాయణ మాట్లాడుతూ, "రైతులు ఎటువంటి రాజకీయ పార్టీకి, సంబంధం లేకుండా తమ భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలి" అని సూచించారు. ధరణి పథకం అమలులో కొందరి భూములు సీలింగ్ భూములుగా నమోదై, పట్టా భూములుగా గుర్తింపుకాకపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, రెవెన్యూ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా మాట్లాడుతూ, భూభారతి చట్టం రైతుల అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. మాజీ కో ఆప్షన్ నెంబర్ ఈసా బస్రావి మాట్లాడుతూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. "సర్వే నెం. 663లోని ప్రభుత్వ భూములను దశాబ్దాలుగా పేద రైతులు దున్నుకుంటూ జీవిస్తున్నారు. అయితే అటవీ శాఖ అధికారులు ఆ భూములపై ఆంక్షలు విధిస్తున్నారని" ఆరోపించారు.ఇక ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన భూముల విషయానికి వస్తే,తండ్రి మృతిప్కెన పెద్ద కొడుకుపేరు మాత్రమే నమోదవుతుండడం, మిగతా వారికి హక్కు కలగకపోవడం వంటి సమస్యలను కూడా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఈసా బస్రావి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతిడిప్యూటీ తహసీల్దార్ శేఖర్, ఆర్ఐ అహ్మద్, నంచర్ల క్లస్టర్ పరిధిలోని పంచాయతీల కార్యదర్శులు, శ్యామ్, భార్గవి, అనురాధ, మణెమ్మ,రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్, రాకేష్, షాహిద్, బుడ్డయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. రైతులు, మహిళలు పెద్దఎత్తున హాజరై స్పందించారు.

# ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలడం దురదృష్టకరం

శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి దిగ్భ్రాంతి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

గుజరాత్ విమానం ప్రమాదంపై శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి పేర్కొంటూ అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన ఏ171 విమానం టేకాఫ్ సమయంలో కుప్పకూలడం అత్యంత దురదృష్టకరమన్నారు. విమానంలో 200 లకు పైగా ప్రయాణికులున్నట్టు చెబుతున్నారని, అదేవిధంగా ఓం మెడికల్ కళాశాలపై కూడా ఈ విమానం పడడంతో వారంతా సురక్షితంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి అన్నారు. బాధితులకు అవసరమైన తక్షణ సహాయక చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరారు. ప్రపంచంలోనే ఇదొక దురదృష్టకరమైన విమాన ఘటనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, అదేవిధంగా ఎయిర్ ఇండియా సంస్థ వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గుజరాత్ మాజీ సీఎం విజయ రూపాని కూడా ఈ ప్రమాదంలో మరణించడం బాధాకరమని శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.




# సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడోసారి ఎన్నికైన బెజవాడ వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్,(జూన్ 12)సూర్యాపేట జిల్లా



సిపిఐ పార్టీ కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర నాయకులకు జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన నేను మునగాల మండలం రేపాల గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అమ్మమ్మ ఊరైన బేతవోలు గ్రామంలో కుటుంబంతో వచ్చి స్థిరపడి, తొమ్మిదవ తరగతిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో చేరి, కులవృత్తి చేసుకుంటూ ఆ గ్రామంలో తాళ్లూరి భద్రయ్య నాయకత్వం లో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు, కార్యక్రమాలకు ఆకర్షితునై తోటి విద్యార్థి స్నేహితులైన అద్దోజు శ్రీనివాస్, ఎస్.డి. మహమ్మద్, జిల్లోజు వెంకటేశ్వర్లతో కలిసి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరానని, విద్యార్థి ఉద్యమంలో పాల్గొంటూ, ప్రజానాట్యమండలి కళాకారుడిగా, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలో జరిగిన భారీ బహిరంగ సభలలో వేలాది ప్రదర్శనల్లో పాల్గొని విద్యార్థి సంఘం, ప్రజానాట్యమండలి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అంచలంచలుగా ఎదుగుతూ, నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తూ 1982 సంవత్సరంలో పార్టీ ప్రాథమిక సభ్యత్వం పొంది, గ్రామ రాజకీయాలలో కీలకపాత్ర పోషించానని చెప్పారు. కుటుంబ ఆర్థిక నేపథ్యంలో ఇంటర్ రెండవ సంవత్సరంలో చదువు మానివేసి కుటుంబాన్ని పోషించుకుంటూ, చిన్న తమ్ముని డాక్టర్ చదివించుకుంటూ, పార్టీ మండల సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ 2001లో మండల పార్టీ కార్యదర్శిగా ఎన్నికై 2012 వరకు ఏకధాటిగా మూడుసార్లు తిరిగి ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ప్రముఖ సాయుధ పోరాట యోధులు దొడ్డా నరసయ్య నాయకత్వంలో నేటి రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్ స్ఫూర్తితో మండలంలో పార్టీని బలమైన శక్తిగా ఎదగడానికి కృషి చేశానని తెలిపారు. సూర్యాపేట జిల్లా ఏర్పడ్డ తర్వాత జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ గా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతూ, జిల్లా కార్యదర్శిగా గన్నా చంద్రశేఖర్ రెండవ మహాసభ తర్వాత 2020 మే నెలలో అనారోగ్యానికి గురికాగా, రాష్ట్ర నాయకత్వం విస్తృత జిల్లా కౌన్సిల్ తో మొదటిసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యానని కోదాడలో 2022లో జరిగిన మూడవ మహాసభలో రెండవసారి ఎన్నికై ఈ జిల్లాల్లో బలమైన ఉద్యమాలు నిర్వహించి పార్టీని అన్ని స్థాయిలలో సహచర కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పల్లా వెంకట్ రెడ్డి బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్ సహకారంతో జిల్లాలో పార్టీని బలోపేతం చేసి మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తూ ప్రజాసమస్యలు పరిష్కారం కోసం కృషిచేసి పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకెళ్తానని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025



# పాఠ్యపుస్తకాలు పంపిణీ

ప్రజా గొంతుక జూన్ 12 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలంలోని జిపిఎస్ రేగులకుంట పాఠశాల నందు  విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు,ఒక జత బట్టలు  ప్రభుత్వం ద్వారా ఉచితంగా వచ్చినవి.వాటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,అంగన్వాడీ,ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు.పాఠశాల ప్రారంభోత్సవం నాడే  అన్ని పాఠ్యపుస్తకాలు,ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రేగులకుంట హెచ్ ఎం శంకర్,ఉపాధ్యాయులు సుధాకర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లు తీసుకొనటువంటి షాపు యజమానులులైసెన్స్లుతీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు 20 వ వార్డు బంగారుగడ్డ నందు ట్రేడ్ లైసెన్స్ తీసుకోన టువంటి షాపు యజమానులకు లైసెన్సులు తీసుకోవాలని  పురపాలక మేనేజర్ శ్రీధర్ రెడ్డి వారి సిబ్బందితో తిరుగుతూ లైసెన్సులు తీసుకొని వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం 10వ వార్డు బిసి కాలనీ నందు  మహిళా సంఘం సభ్యులతో కాలనీ వాసులతో కలిసి చెత్తను కాల్చివేయరాదని తప్పకుండా మున్సిపల్ వాహనానికి వేసి తమ యొక్క ఆరోగ్యాలు కాపాడుకోవాల్సిందిగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు బీసీ కాలనీ లోని 40కెఎల్  ఓ హెచ్ ఎస్ ఎచ్ ఆర్ వాటర్ ట్యాంక్ దగ్గర క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్ వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగిందిబ్

# విమాన ప్రమాదంపై విచారం వ్యక్తంచేసినరామకోటి రామరాజు

ప్రజా గొంతుక  గజ్వేల్



అహ్మదాబాద్‌లో గురువారం నాడు జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయ విధారకమై సంఘటన అని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు.ఈ దుర్ఘటనలో ప్రయాణికులు,సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదం అన్నారు. ముఖ్యంగా ఈ విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూల్పోవడంతో విద్యార్థుల ప్రాణాలు పోవడం మరింత తీవ్ర విషాదం అన్నారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ  సంతాపం తెలియశారు. వారి కుటుంబాలకు మనోధైర్యం లభించాలని కోరుకుంటున్నానన్నారు రు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మారుతి ప్రసాద్ కోరుట్ల మున్సిపల్ కమిషనర్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





కోరుట్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలందరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని, అప్పుడే పరిశుభ్రంగా చెత్త రహిత నగరంగా ఉంటుందని కమిషనర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ రోజు తడి, పొడి చెత్త పై పలు వార్డ్ లో ప్రత్యేక డ్రైవ్ చేసి, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు చెత్తను తొలగించి, డ్రైనేజీ లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించటం తో పాటు ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగించి, నీటి మట్టాల్లో క్లోరినేషన్ పరీక్షలు చేయించినట్లు చెప్పారు. అంతే కాకుండా 3వ వార్డ్  డ్రైనేజీ లను శుభ్రం చేయించమన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, తడి, పొడి చేతను వేరు చేసి, చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో మాత్రమే వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల రాజును కలిసిన జలపల్లి నరేందర్

తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడి శుభాకాంక్షలు
న్యూఢిల్లీ, జూన్ 10 (ప్రజా గొంతుక):



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ లో ఎస్సీ విభాగం, ఇతర వెనుకబడిన వర్గాలు, మైనారిటీల విభాగానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల రాజును తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ సోమవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపాడు.ఈ సందర్భంలో జలపల్లి నరేందర్ మాట్లాడుతూ, “ఎస్సీ, ఇతర వెనుకబడిన వర్గాలు, మైనారిటీల హక్కుల కోసం కొప్పుల రాజు చేపట్టిన పోరాటం ప్రశంసనీయం. కాంగ్రెస్ బలోపేతానికి ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుంది. దేశవ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గదర్శకత ప్రజలకు దారి చూపుతోంది” అని అభిప్రాయపడ్డాడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# గూగుల్ వికీపిడియాలో సూక్ష్మ కళాకారుడు ఆడెపు. రజనీకాంత్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆడెపు. రజనీకాంత్ వికీపీడియాలోకి ఎక్కారు, జాతీయంగా, అంతర్జాతీయంగా విభిన్న రంగాల్లో రాణిస్తున్న వారి గురించి ప్రపంచంలో కొత్త ఆవిష్కరణలు చేసేవారి గురించి వికీపీడియాలో సమాచారం పొందుపరుస్తారు. అదేవిధంగా తన సూక్ష్0 కళలో అంతర్జాతీయంగా రాణిస్తూ సుమారు 1000 కి పైగా తన సూక్ష్మకళాదుండాలను విభిన్న ఆకృతులతో చెక్క అంతర్జాతీయంగా రికార్డు హెూల్డర్స్ రిపబ్లిక్ వరల్డ్ రికార్డు. ఆర్ హెచ్ ఆర్  వరల్డ్ రికార్డు, రెండు బుక్ ఆప్ స్టేట్ రికార్డులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, తెలంగాణ బుక్ ఆప్ రికార్డు, సృజనపుత్ర అవార్డు, కళారత్న అవార్డు, (గ్రామీణ కళాజ్యోతి రివార్డు, ఉత్తను కళాకారుని అవార్డు మొదలగు ఆవార్డులను సాధించాడు మరియు 2 బియ్యపు గింజలపై 278 అక్షరాల జనగణమణ, వందేమాతరం వంటి జాతీయ గీతం జాతీయగేయంను రాసినందుకు గానూ ప్రపంచంలో అతి సూక్ష్మమైన ఎత్తు కల్గిన గణపతిని పెన్సిల్ గ్రాపైట్పై గుండు “పిన్ను సహాయంతో చెక్కినందుకుగానూ గూగుల్ వికీపిడియాలో సమాచారం పొందుపర్చినట్లు గూగుల్ వికీపీడియా సమాచార సేకరణకర్త ఆత్రపు మోతీరామ్ తెలిపారు.

# పదవ తరగతి టాపర్ కు జ్ఞాన దీప్తి పురస్కారం అందజేసిన పాలకూర్ల మురళి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని ఆదర్శ పాఠశాల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జునైరా మహూష్ విద్యార్థిని 544 మార్కులు సాధించి స్కూలు టపర్ గా నిలిచిన సందర్భంగా బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ ,పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో  విద్యార్థినికి పాలకూర్ల మురళి శాలువతో ఘనంగా సన్మానం చేసి , పై చదువుల కోసం ఆర్థిక సహాయం జ్ఞాన దీప్తి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని , విద్యార్థులకు మీ కంటూ ఒక లక్షాన్ని ఏర్పాటు చేసుకోవాలని సమాజంలో మంచి పేరు సంపాదించాలని ఐఏఎస్ ,ఐపీఎస్ కావాలని  కోరారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్ , ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్  దీపా జోషి , ఉపాధ్యాయులు  తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్ర గౌతంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఎస్సీ విభాగం జాతీయ అధ్యక్షుడికి శుభాకాంక్షలు
న్యూఢిల్లీ, జూన్ 10 (ప్రజా గొంతుక ప్రతినిధి):



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన రాజేంద్ర గౌతంను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం న్యూఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏ. రమేష్ బాబు, రాష్ట్ర ఎస్సీ విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జలపల్లి నరేందర్ మాట్లాడుతూ “బడుగు%-%బలహీన వర్గాల సంక్షేమానికి, హక్కుల సాధన కోసం రాజేంద్ర గౌతం చేపట్టే కార్యక్రమాలకు పూర్తి మద్దతుగా ఉంటాం. దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గాల అభ్యున్నతికి ఆయన నాయకత్వం దోహదపడుతుంది” అని తెలిపారు.

# గుండెపోటుతో మరణించిన జాల హరీష్ కుటుంబాన్ని పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణానికి చెందిన జల హరీష్ అనే యువకుడు బుధవారం రోజున హఠాత్తుగా గుండెపోటుతో మరణించాడు.. గురువారం రోజున మృతుడి కుటుంబాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు.

# ఘోర విమాన ప్రమాదం దురదృష్టకరం....

గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి....-మృతులకు నివాళులు మరియు వారి కుటుంబ సభ్యులకు సంతాపం...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక):



నేడు మధ్యాహ్నం గుజరాత్ లోని అహ్మదా బాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. 242 మంది ప్రయాణికులతో బయలుదేరిన విమానం  ఎయిర్ పోర్ట్ కు సమీపంలో ఉన్న బిజె మేడికల్  కాలేజీపై పడింది. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని తో పాటు మెడికల్ విద్యార్థులు, మహిళలు, చిన్నారులు మరియు విదేశీయులు  పెద్ద మొత్తంలో మృత్యువాత పడటం దురదృష్టకరం. మృతులకు నివాళులు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కారాదని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

# విమాన ప్రమాదంపై..డీకే. అరుణ తీవ్ర దిగ్భ్రాంతి

గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై  బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపి డీకే. అరుణ తీవ్ర దిగ్భ్రాంతి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 12 (ప్రజా గొంతుక):





జనావాసాలపై విమానం కూలిపోవడం దురదృష్టకరం – ఈ దుర్ఘటనలో ప్రయాణికులు, స్థానికులు, సహా వైద్య విద్యార్థులు మృతి చెందటం బాధాకరం – డీకే అరుణ– మృతులకుటుంబాలకు ప్రగాఢ సంతాపం – – డీకే.అరుణఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి – డీకే. అరుణప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా – డీకే అరుణమృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రతిస్తున్నా – డీకే అరుణ అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నూతన మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి,ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర మంత్రిలుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం...

ఓదెల తహసీల్దార్ ధీరజ్ కుమార్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందని ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్, గురు వారం పేర్కొన్నారు,ఇందుర్తి గ్రామములో ఏర్పాటుచేసిన భూభారతి సదస్సులో ఆయన మాట్లాడుతూ,, ఇప్పటివరకు మండలంలోని అన్నీ గ్రామముల నుండి రేవెన్యు సదస్సులలో వచ్చిన మొత్తం ఆర్జీ లు 1267 తెలిపారు, రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టమును అందరు సద్వినియోగం చేసుకోవాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా దరఖాస్తు చేసుకొని పరిష్కారానికి చేసుకోవాలని అన్నారు, ఇందుర్తిలో జరిగిన భూ భారతి సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ సతీష్ రావు ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుండి 39 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

ప్రజా గొంతుక,చౌడాపూర్:విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,యునిపాం లు అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు అందజేసిన చరిత్ర ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కు తుంది.గత ప్రభుత్వంలో పాఠశాలలు తెరిచి నెలలు గడిచిన పాఠ్య పుస్తకాలు ఇవ్వలేరు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు పాఠశాల లోకి రాకముందే ఒక నెల రోజుల ముందే పాఠశాలకు విద్యార్థుల యునిపామ్,పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు,నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఉమేష్,ఎంపీడీవో సోమలింగం,ఎంఈఓ రాంచందర్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,పంచాయతీ కార్యదర్శి స్వరూప,సలీమ్,యాదయ్య,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,యువకులు నరేష్,ప్రవీణ్,మహిళా సంఘాల నాయకులు,విద్యార్థుల తల్లి దండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కల నెరవేరిన వేళ.....

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది అని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.జనగాం నియోజకవర్గం, బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో బాగం గా సాల్వాపూర్ గ్రామానికి చెందిన వరిమడ్ల చంద్రయ్యా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావటం తో వారి గృహప్రవేశ కార్యక్రమం లో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి .ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలతో మరియు శంకుస్థాపన లతో పట్టణాల్లో, గ్రామాల్లో పండుగ వాతావరణం తీసుకొచ్చారనిఅన్నారు.అనంతరం గ్రామం లో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ గ్రామ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని వెంకట్ గౌడ్, హరిబాబు, మసూద్, గుర్రపు బాలరాజు, గిద్దల రమేష్, జ్యోతి భాస్కర్,అంబాల ఆగయ్య గౌడ్, జంగిలి స్వామి, వేముల వెంకట్, జిల్లా కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్



ప్రజాగొంతుక,చౌడాపూర్:అర్హులైన ప్ర తి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం రోజున మండల పరిధిలోని మందిపాల్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఇతర హామీలను నెరవేరుస్తుందన్నారు.నిరుపేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని ఆయన పేర్కొన్నారు.అందరికీ ఒకేసారి ఇల్లు రావని,మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు.ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ది అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల స్పెషల్ ఆఫీసర్ ఉపేందర్,మండల ఎంపీడీవో సోమలింగం,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,కొకటం శివ శంకర్,రాజు,కేశవులు,పుల్లప్ప,సంటి యాదయ్య,యాదయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జూన్ చివరి నాటికి వీ- హబ్ భవనం పూర్తి చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జూన్ చివరి నాటికి మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేందుకు వీ-హబ్ భవనం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లోని వీ-హబ్, రాఘవ పూర్ గ్రామంలోని మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వీ-హబ్ భవనం పనులు జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం నవంబర్ నాటికి మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా మహిళ శక్తి భవనం ప్రారంభించుకోవాలని, ఆ దిశగా ప్రణాళిక బద్ధంగా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 16వ తేదీలోగా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలను అందించాలి... డి.ఇ.ఓ డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లాలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం లోగా పూర్తి స్థాయిలో విద్యార్థులకు ఉచిత పాఠ్య ,నోటు పుస్తకాలను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. ఈ మేరకు మండల విద్యాధికారులు,పాఠశాలల ప్రదానోపాధ్యాయుల తగు చర్యలు గైకొనాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.1,72,348 పాఠ్య పుస్తకాలు ఇప్పటికే పాఠశాలలకు చేరుకోగా అందులో ఇప్పటి వరకు 50,668 విద్యార్థులకు పంపిణీ చేసినట్టు, మొత్తం 2,11,491నోట్ బుక్స్ పాఠశాలలకు రాగా అందులో 64,458 నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు.అలాగే మొత్తం 30,687 విద్యార్థులకు ఏక రూప దుస్తులకు గాను 17,866 జతల యునిఫామ్స్ పాఠశాలలకు చేరగా అందులో నుండి 10,281జతల దుస్తులను విద్యార్థులకు అందించినట్లు వివరించారు. పాఠశాలలు ప్రారంభమైన దృష్ట్యా త్వరితగతిన పంపిణీ కార్యక్రమంను పూర్తి గావించాలన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రాండ్ పేరెంట్ టీచర్స్ పత్తిపాక ఉన్నత పాఠశాల, పెద్దపల్లి బాలుర ఉన్నత పాఠశాలల సమావేశాలకు డి.ఇ.ఓ హాజరైనారు.అలాగే శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాఠశాలను ఆమె సందర్శించినారు. గురువారం నాటికి 1924 ప్రవేశాలు జిల్లా వ్యాప్తంగా 1, 6వ తరగతుల్లో నమోదు అయినట్టు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025



## జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అన్ని సదుపాయాల గురించి కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేని పక్షంలో వివరాలు అందించాలని, వెంటనే వాటిని తెప్పించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని, గ్రంథాలయానికి వచ్చే పాఠకుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించిన కూడా నిర్మాణ పనులకు నోచుకోని పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల...

### - జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు నూతన భవనం ఏర్పాటు చేయాలని డీఈఓ నోడల్ అధికారి కల్పన కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ,, గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో అనేక ఉద్యమ పోరాటాల ఫలితంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు నూతన భవనాన్ని సాధించుకోవడం జరిగింది. అయినప్పటికీ కళాశాల నూతన భవనానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినప్పటికీ కూడా విద్యార్థుల యొక్క కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించకపోవడం సిగ్గుచేటు అని వారు మండిపడ్డారు. ఈరోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సుమారు 500 మంది వరకు విద్యార్థినిలు దూర ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు వాళ్లకు కనీసం సరిపడా తరగతి గదులు లేనటువంటి పరిస్థితి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉంది. మరియు అదేవిధంగా ప్రస్తుతం విద్యార్థినిలు చదువుకోవాలంటే బాలుర జూనియర్ కళాశాలకు సంబంధించిన లాబొరేటరీ గదులలో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి ఈ సమస్య వల్ల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి వస్తున్న విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టి చదువులకు దూరమయ్యేటువంటి పరిస్థితులు కనబడుతున్నాయి కాబట్టి విద్యార్థుల యొక్క సమస్యలను తెలుసుకొని ఇప్పటికైనా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అనేక మైనటువంటి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తావని ఈ విధంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా నాయకులు తమ్మనవేని అభిరామ్, శశాంక్ , సాయి , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ..




ప్రజా గొంతుక బచ్చన్నపేట:బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి జడ్పి పాఠశాలలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నర్రా భవాని పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మీడియం బోధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పిఈటి పాల్గొన్నారు.